ఢిల్లీలో జరిగిన కార్మిక కర్షక ర్యాలీలో సూర్యాపేట సీఐటీయు న్యాయ కత్వం

సూర్యాపేట:మోదీ ప్రభుత్వ కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలపై లక్షలాది మందితో జరిగిన మజ్దూర్, కిశాన్ సంఘర్షణ యాత్రలో సూర్యాపేట జిల్లా నుండి వందలాది మంది సీఐటీయూ ఆధ్వర్యం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బుధవారం జరిగిన కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం రాంబాబు, నెమ్మాది వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం 9ఏండ్ల కాలంలో దేశాన్ని దోచి అదానీ అంబానీ జేబులు నింపారని విమర్శించారు. బ్రిటిష్ కాలం నుండి పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి కార్పొరేట్ అనుకూల లేబర్ కోడు లు తెచ్చారని వారు విమర్శించారు సీఐటీయూ నుండి రెండు రోజుల ముందే భవన నిర్మాణ రంగ కార్మికులు, మధ్యాహ్న భోజన కార్మికులు, గ్రామ పంచాయతీ కార్మికులు, పోరస్ కార్మికులు, యల్క సోమన్న గౌడ్, రాధ కృష్ణ, చెరుకు యాక లక్ష్మి మల్లన్న, రేణుక, కృష్ణ, గీత, గండమల్ల సోమన్న, నర్సయ్య పాల్గొన్నారు.



అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి

1

గురువారం 06 ఏప్రిల్ 2023

స్నేహితుని కుటుంబానికి ఆర్థిక చేయూత

నవతెలంగాణ- నేరేడుచర్ల

మండలంలోని ముకుందాపురం గ్రామానికి చెందిన గోడ్డేటి రామయ్య కూతురు మధులత (19)ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించింది. సుతారి మెస్త్రీ గా పనిచేస్తున్న రామయ్య కి ఇద్దరు కూతుళ్లు.డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న పెద్ద కూతురు మధులత ఇటీవల రోడ్డు ప్రమాదంలో చనిపోవడంతో విషాదంలో ఉన్న రామయ్య కుటుంబాన్ని ఆయనతో పాటు పెన్ పహాడ్ మండలం నాగులపాటి అన్నారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1996-97 సంవత్సరం పదోతరగతి బ్యాచ్ మిత్రులపరమర్శించి,ఆయన కుటుంబానికి రూ.15 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు ఐతబోయిన రాంబాబు గౌడ్, పెన్ పహాడ్ మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోన వెంకన్న,పల్లె భాస్కర్,బొమ్మకంటి జానకి రాములు, మచ్చ గోవర్ధన్,చేరుకుపల్లి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

జగ్జీవన్ రామ్ ఏ ఒక్కరికో పరిమితం కాదు

- ఆయన స్ఫూర్తి దేశానికి మార్గదర్శనం
- మంత్రి జగదీశ్‌రెడ్డి
- నల్లగొండలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు
- నిలువెత్తు కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



భారతదేశ మాజీ ఉప ప్రధాని, బాబు జగ్జీవన్ రామ్‌ను ఏ ఒక్కరికో పరిమితము చేయొద్దని విద్యుత్ శాఖామంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి సూచించారు. నవభారత నిర్మాణంలో ఆయన ఒక శిల్పి అని ఆయన సేవలను కొనియాడారు. దివంగత బాబు జగ్జీవన్ రామ్ 116 వ జయంతిని పురస్కరించుకుని బుధవారం నల్లగొండ జిల్లా కేంద్రంలో ప్రభుత్వం నిర్వహించిన వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా రూపొందించిన బాబు జగ్జీవన్ రామ్, తెలంగాణ తల్లి నిలువెత్తు కాంస్య విగ్రహాలను మంత్రి జగదీశ్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జయంతి కార్యక్రమాన్ని ఉద్దేశించి మంత్రి జగదీశ్‌రెడ్డి మాట్లాడుతూ ఆయన స్ఫూర్తి దేశానికి మార్గదర్శనం అయ్యిందన్నారు. అటువంటి చిరస్మరణీయుల చరిత్ర వర్తమానానికి అందించాల్సిన ఆవశ్యకతను ఆయన వివరించారు. చదువుతోటే పురోగతి సాధ్యం అని మొదట గుర్తించింది పూలే అని ఆ విధానాన్ని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్‌లు ముందుకు తీసుకు వెళ్లారని ఆయన గుర్తుచేశారు. అనంతరం కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్ వాదులు మనుస్మృతిని ముందుకు తీసుకువచ్చే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. దళితులను చదువులకు దూరంగా చేసి, ఊరికి దూరంగా ఉంచి అంటరానితనాన్ని పాటించిందని, మహిళలను రెండవ పౌరులుగా చూసిందని ఎలాంటి హక్కులు లేకుండా చేసిన మనస్మృతికి వ్యతిరేకంగా నాడు మహాత్మ జ్యోతిరావు పూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్‌లు పోరాటం చేస్తే నేడు మరో మారు ప్రజలు, దళితులు, మేధావులు పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. మనువాద స్మృతిని అడ్డం పెట్టుకొని ఆర్‌ఎస్‌ఎస్ వాదులు భారత రాజ్యాంగాన్ని తొలగించే కుట్ర చేస్తుందని ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజాపరిషత్ చైర్మెన్ బండా నరేందర్‌రెడ్డి, స్థానిక శాసన సభ్యులు కంచర్ల కృష్ణారెడ్డి, గ్రంధాలయ చైర్మెన్ రెగట్టే మల్లిఖార్జున్‌రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ మందడి సైదిరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మెన్ అబ్బగోని రమేష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ బొర్ర సుధాకర్, కవి, రచయిత విశ్రాంత ఇంజినీర్ దున్న యాదగిరి, ఎస్పీ అపూర్వరావు, వివిధ శాఖల జిల్లా అధికారులతో పాటు కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి గాదె నరసింహ, బొల్లు రవీందర్, దళిత నాయకులు బకరం శ్రీనివాస్, మారపాటి భిక్షమయ్య, అద్దంకి రవీందర్, గోలి ఏడుకొండలు, పందుల సైదులు, బొలుగురి నరసింహ, కత్తుల షణ్ముఖ తదితరులు పాల్గొన్నారు.

త్వరలో స్టడీ సర్కిల్ ఏర్పాటు....

దళిత విద్యార్థుల కోసం స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయాలని దళిత సంఘాల నాయకులు మంత్రి జగదీశ్‌రెడ్డిని కోరగా తక్షణ ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. అంతేకాకుండా ప్రతి నెల ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుకు సంబంధించి సమావేశాలు ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్పీని ఆదేశించారు.

ముమ్మాటికి బీజేపీ కుట్రే

- అడ్డంగా దొరికిపోయిన బండి సంజయ్
- క్షుద్ర రాజకీయాలకు లీకేజీలు నిలువెత్తు సాక్ష్యం
- లక్షలాది మంది జీవితాలతో బిజెపి చెలగాటం
- విద్యార్థి,యువత అప్రమత్తంగా ఉండండి
- దుర్మార్గుల దుర్మార్గాలను ఎండగట్టండి
- బిజెపి నుండి బండి సంజయ్ ను సస్పెండ్ చెయ్యండి మంత్రి జగదీష్ రెడ్డి



నవ తెలంగాణ-సూర్యాపేట

గడిచిన రెండు నెలలుగా జరుగుతున్న లీకేజీల తంతు వెనుక బీజేపీ కుట్ర బట్టబయలు అయ్యిందని రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి స్పష్టం చేశారు.బుధవారం జిల్లా కేంద్రంలో అయిన మీడియాతో మాట్లాడారు. టీఎస్‌పీఎస్‌సీ ప్రశ్నాపత్రం లీకేజీ లో ఔట్ సోర్సింగ్ ఉద్యోగిగా పని చేస్తున్న వ్యక్తి బీజేపీ కి చెందిన వాడని గుర్తించినప్పటికి దానిని రాజకీయ కోణంలో చూడలేదన్నారు. లీకేజీలు చెయ్యడం దానిని రాజకీయం చేయలనుకోవడం బీజేపీ క్షుద్ర రాజకీయాలకు అద్దం పడుతుందన్నారు. బీజేపీ ఆడుతున్న రాజకీయ క్రీడలకు విద్యార్థి, యువతను అడ్డుపెట్టుకోవడం దురదృష్టకరమన్నారు. టీఎస్‌పీఎస్‌సీ నుండి నిన్నటి పదో తరగతి పరీక్షా ప్రశ్నా వరకు లీకేజీల ప్రహసనాన్ని నెరిపిన బిజెపి నేత బండి సంజయ్ అడ్డంగా దొరికిపోయిన దొంగ అని ఆయన విరుచుకుపడ్డారు. అటువంటి దొంగను పార్టీ నుండి సస్పెండ్ చెయ్యాలని లేకుంటే ఇది మొత్తం బీజేపీకి చుట్టుకుంటుందని ఆయన పేర్కొన్నారు. లక్షలాది మంది విద్యార్థి, యువతతో చెలగాటం ఆడుతున్న బీజేపీ డ్రామాల పట్ల విద్యార్థి ,యువత అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు. అటువంటి దుర్మార్గుల దుర్మార్గాలకు చరమాంకం పాడేందుకు తల్లి దండ్రులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. విద్యార్థి, యువత మనసులను కలత పెట్టిన దుండగులను గుర్తించి అరెస్ట్ చేస్తే బీజేపీ నేతలు గగ్గోలు పెట్టడం హాస్యాస్పదంగా ఉందన్నారు.

విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న బీజేపీ నాయకులు

- ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్

పదో తరగతి ప్రశ్నాపత్రాల లీకేజీతో లక్షలాది మంది విద్యార్థుల జీవితాలతో బీజేపీ నాయకులు చెలగాటమాడతున్నారని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణను అభివృద్ధి చేస్తున్న సీఎం కేసీఆర్‌ను చూసి ఓర్వలేకే బీజేపీ నాయకులు కుట్రలు పన్నుతున్నారన్నారు. బీజేపీ కార్యకర్తల ద్వారానే పేపర్ లీకేజీ జరిగిందన్నారు. పేపర్ లీకేజీలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుట్రదారుడని తెలిపారు. బీజేపీ కులం, మతం అడ్డుపెట్టుకొని రాజకీయాలు చేస్తుందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేయడానికి బీజేపీ అనేక కుట్రలకు పాల్పడుతుందన్నారు. బీఆర్‌ఎస్‌తో పోటీ పడలేక బీజేపీ చిల్లర రాజకీయాలు చేస్తుందన్నారు. బీఆర్‌ఎస్‌కు ప్రజలు పెద్ద ఎత్తున ఆదరణ చూపుతున్నారని పేర్కొన్నారు. పేపర్ లీకేజీతో సంబంధమున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌ను పార్టీ అధ్యక్ష పదవి నుండి సస్పెండ్ చేయాలన్నారు. బండి సంజయ్ దిగజారుడు రాజకీయాలు చేస్తున్నాడని తెలిపారు. తెలంగాణలో బీజేపీకి ప్రజలు తగిన బుద్ధిచెప్తారన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్, సింగిల్‌విండో చైర్మెన్లు వెన్‌రెడ్డి రాజు, చింతల దామోదర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షులు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, ఎంపీటీసీ చిట్టెంపల్లి శ్రీనివాస్, మాజీ మార్కెట్‌కమిటీ చైర్మెన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు వీరమల్ల వెంకటేశ్‌గౌడ్, గుండెబోయిన వెంకటేశ్‌యాదవ్ ఉన్నారు.



ఉద్యమాలతోనే ప్రజా సమస్యల పరిష్కారం



- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కునంనేని సాంబశివరావు

నవతెలంగాణ- ఆలేరు టౌన్

ఉద్యమాల ద్వారానే ప్రజా సమస్యల పరిష్కారాన్ని లభిస్తుందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, మాజీ శాసనసభ్యులు కుణంనేని సాంబశివరావు అన్నారు. మండల కేంద్రంలో బుధవారం గౌడ సంఘం ఆవరణలో నియోజకవర్గస్థాయి కౌన్సిల్ సమావేశం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఆ పార్టీ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకటరెడ్డి, జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు తో కలిసి సభను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం పేదలను దోచి, కార్పొరేట్ శక్తులకు దేశ సంపదను దారా దత్తం చేస్తుందన్నారు. ప్రభుత్వ సంస్థలను, ప్రైవేటు పరం చేస్తూ నిరుద్యోగుల శాతాన్ని పెంచి పోషిస్తుందని ఆరోపించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పాలనలో నిత్యవసర ధరలు పెరగడంతోపాటు, కొత్త కొత్త రకాల పన్నులు తెరపైకి వస్తున్నాయన్నారు. డీజిల్ ,పెట్రోలు, గ్యాస్ ధరలకు రెక్కలు వచ్చాయి అన్నారు. ధరలు నియంత్రించాల్సిన అవసరానికి కేంద్ర ప్రభుత్వానికి ఉందని డిమాండ్ చేశారు. భవిష్యత్తు ప్రజా ఉద్యమాలకు పలు తీర్మానాలు చేశారు. ఈ సమావేశంలో బొలగాని సత్యనారాయణ, ఉజ్జినీ రత్నాకర్ రావు , పల్లి నరసింహ, బండి జంగమ్మ ,ముత్యాలు, బోధ సుదర్శన్, హరిచంద్ర , కృష్ణ, అశోక్, సుశీలమ్మ , కనకయ్య, మాణిక్యం, వెంకటేష్, రాములు, దుర్గయ్య, లింగం ,రాజమణి, హేమలత తదితరులు పాల్గొన్నారు.

ఇతర ప్రాంతాల నుండి ధాన్యం రాక

- సరిహద్దు దాటుతున్న ధాన్యం
- తక్కువ ధరకు కొని రవాణా చేస్తున్న దళారులు
- తక్కువ ధరకే కొంటున్న మిల్లర్లు
- స్థానిక పంటకు తగ్గుతున్న డిమాండ్
- ధర తగ్గించి కొంటున్న మిల్లర్ల

నవతెలంగాణ-మిర్యాలగూడ



ఆసియా ఖండంలోని రెండో స్థానంలో ఉన్న మిర్యాలగూడ రైస్ ఇండస్ట్రీకు ఇతర ప్రాంతాలను పెద్ద ఎత్తున ధాన్యం తరలివస్తుంది. ఇతర రాష్ట్రాల నుండి, తెలంగాణలోని ఇతర జిల్లాల్లో నుంచి ధాన్యం లారీల్లో తరలిరావడంతో ఇక్కడ పండించిన పంటకు డిమాండ్ తగ్గి ధర తగ్గుతుంది. గతంలో ఎన్నడు లేని విధంగా ఈ యాసంగి సీజన్లో పెద్ద ఎత్తున దిగుబడి వచ్చింది. ప్రధానంగా సన్న రకాలైన అంకుర్ పూజ, హెచ్‌ఎంటి, చింట్లు, తెలంగాణ సోనా, ఎన్‌ఎల్‌ఆర్ వంటి సన్న రకాల ధాన్యాన్ని పండించారు. సకాలంలో పుష్కలంగా సాగునీరు అందింది. ఈ సీజన్లో చీడపీడలు, దోమకాటు, తెగుళ్ల బెడద లేకపోవడంతో పెట్టుబడులు కూడా చాలా వరకు తగ్గాయి. అంతేకాకుండా ఎకరాకు 36 బస్తాలకు తగ్గకుండా పంట దిగుబడి వచ్చింది. మిల్లర్లు సైతం సన్న రకం ధాన్యానికి మద్దతుకు మించి అదనంగా 240 నుండి 340 వరకు ధర వెచ్చించి కొనుగోలు చేశారు. పక్షం రోజులుగా ధాన్యం కొనుగోలు ముమ్మరంగా సాగుతున్నడం ధర అధికంగా రావడంతో రైతులు సంబరపడ్డారు. ధర అధికంగా వస్తుందని ఆశించిన రైతుల ఆశలు కొన్ని రోజులకే ఆవిరి అయిపోయాయి. ప్రధానంగా ఇతర ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున ధాన్యం మిర్యాలగూడకు రావడంతో ఆ ధాన్యం తక్కువ ధరకు మిల్లర్లకు అందుతునడంతో వాటిని కొనందుకే పిల్లలు పెద్ద ఎత్తున ఆసక్తి చూపుతున్నారు. దీంతో ఇక్కడ పండించిన పంటకు డిమాండ్ తగ్గి ధర ఒకసారిగా పడిపోయింది. మిల్లర్లు సిండికేట్ గా మారి ఒక్కసారిగా ధరను 150 నుండి 200 రూపాయలకు తగ్గించేశారు. దీంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. ఇతర రాష్ట్రాల నుండి ధాన్యం రాకను అరికట్టేందుకు రాష్ట్ర సరిహద్దు అయిన వాడపల్లి వద్ద చెక్పోస్ట్ ఏర్పాటు చేశారు. కానీ తెలంగాణలోని ఇతర జిల్లాల నుండి వచ్చే దాన్యాన్ని మాత్రం అడ్డుకోలేకపోతున్నారు.

లారీల్లో ధాన్యం తరలిస్తున్న దళారులు

ఆంధ్ర రాష్ట్రం తో పాటు తెలంగాణలోని నిజామాబాద్ అదిలాబాద్ మెదక్ జిల్లాలలో సర రకం ధాన్యాన్ని పెద్ద ఎత్తున పండించారు. ఆ ప్రాంతాలలో రైస్ ఇండస్ట్రీ అంతగా లేకపోవడంతో ధాన్యాన్ని అమ్ముకునేందుకు అక్కడి రైతులు దళారులను ఆశ్రయిస్తున్నారు. ఆ ప్రాంతాల్లో ప్రధానంగా చింట్లు, ఎస్ఎల్ఆర్, తెలంగాణ సోనా వంటి సన్నరకం దానాన్ని అధికంగా పండించారు ధాన్యాన్ని స్థానికంగా ఉన్న దళారులు క్వింటాల్‌కు 1400, 1500 రూపాయలు చొప్పున కొనుగోలు చేసి లారీల్లో నింపి మిర్యాలగూడకు తరలిస్తున్నారు. రవాణా హమాలు చార్జీలు పోను క్వింటాలకు 200 నుంచి 400 రూపాయలు వరకు మిగులుబాటు అయ్యే విధంగా చూసుకొని దళారులు ధాన్యాన్ని తక్కువ ధరకు 2200 మించకుండా అమ్ముతున్నారు. అలా అమ్మిన క్వింటాల్కు 200 నుంచి 400 రూపాయల వరకు దళారికి లాభం వస్తుంది. దీంతో తక్కువ ధరకే సన్న రకం ధాన్యం రావడంతో స్థానిక ధాన్యానికి బదులు ఇతర రాష్ట్రాల నుంచి ఇతర ప్రాంతాల నుండి వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు మిల్లర్లు పోటీపడుతున్నారు. ఈ క్రమంలో స్థానికంగా పండించిన ధాన్యానికి అమాంతంగా ఒక్కసారిగా ధర పడిపోయింది.

పేరుకే చెక్ పోస్టులు, తనిఖీలు

ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే ధాన్యాన్ని అడ్డుకున్నందుకు ఏర్పాటు చేసిన చెక్ పోస్టులు నామమాత్రంగానే ఉంటున్నాయి. అక్కడ విధులు నిర్వహించే అధికారులు సిబ్బంది చేతివాటానికి అలవాటు పడి రాత్రి వేళలో లారీలను మిర్యాలగూడ కు వచ్చేందుకు అనుమతిస్తున్నట్లు గతంలో ఆరోపణలు వినిపించాయి. ఆ కోణంలోనే గత సీజన్లో వందలాది లారీల ధాన్యం ఆంధ్ర రాష్ట్రం నుంచి తరలివచ్చినట్లు అధికారులు గుర్తించారు. ఈ సీజన్లో సైతం ముందస్తుగా వాడపల్లి వద్ద చెక్పోస్ట్ ఏర్పాటు చేసినప్పటికీ ధాన్యం రాకుండా ఏ మేరకు అడ్డుకుంటారో చూడాలి మరి. మరోపక్క తెలంగాణ లోని ఇతర జిల్లాల నుంచి ధాన్యం పెద్ద ఎత్తున వస్తున్న దాన్ని అడ్డుకునేందుకు అధికారులు చర్యలు చేపట్టడం లేదు. ముందుగా స్థానికంగా పండించిన ధాన్యాన్ని పూర్తిగా కొనుగోలు చేసిన తర్వాతనే ఇతర ప్రాంతాల నుంచి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అప్పుడు మాత్రమే ఇక్కడ రైతులకు న్యాయం జరుగుతుందని రైతు ప్రతినిధులు పేర్కొంటున్నారు.

ధాన్యం రాకుండా అడ్డుకోవాలి

వీరేపల్లి వెంకటేశ్వర్లు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు

రైస్ ఇండస్ట్రీలో పేరుగాంచిన మిర్యాలగూడలో ప్రతి సీజన్లో ఇతర రాష్ట్రాలు ఇతర జిల్లా నుండి పెద్ద ఎత్తున ధాన్యం వస్తుంది. అక్కడి దాన్యం తక్కువ ధరకు రావడం వల్ల మిల్లర్లు ఆ ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. దీంతో ఇక్కడ పండించిన ధాన్యానికి ధర సరిగా రావడం లేదు. ఇతర ప్రాంతాన్నించే ధాన్యాన్ని పూర్తిగా అరికట్టాలి ముందుగా స్థానిక ధాన్యాన్ని పూర్తిగా కొనుగోలు చేసిన తర్వాతనే ఇతర ప్రాంతాల ధాన్యాన్ని కొనుగోలు చేయాలి ఆ విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలి.

బియ్యం ధరలు తగ్గడంతో ధాన్యం ధర తగ్గింది

గౌరు శ్రీనివాస్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు

దేశవ్యాప్తంగా బియ్యం ధరలు పడిపోయాయి క్వింటాల్కు 200 నుంచి 400 రూపాయలు ధర తగ్గింది దాని ఫలితంగా ధాన్యం ధర తగ్గింది. నాణ్యమైన ధాన్యానికి ఇప్పటివరకు అత్యధికంగా 2400 ధర పెట్టాం. బియ్యం ధరలు తగ్గడంతో 50 నుంచి 100 రూపాయల వరకు తక్కువ చేయాల్సి వచ్చింది. ఆంధ్ర ప్రాంతం నుంచి ఎలాంటి దాన్యం రావడం లేదు.

పకడ్బందీగా ధాన్యం రాకను అడ్డుకుంటాం

డీఎస్ఓ వెంకటేశ్వర్లు

ఇతర రాష్ట్రాల నుంచి ధాన్యం రాకుండా పూర్తిగా అడ్డుకుంటాం. ఇప్పుడు వరకు ధాన్యం ఇంకా రాలేదు ముందస్తుగానే ధాన్యాన్ని రాకను అడ్డుకునేందుకు వాడపల్లి వద్ద చెక్పోస్ట్ ను ఏర్పాటు చేశాం రెవెన్యూ పోలీస్ వ్యవసాయ శాఖ మార్కెటింగ్ శాఖ అధికారులతో మూడు టీమ్లను ఏర్పాటు చేశాం షిఫ్టులు వారిగా వారు విధులు నిర్వహిస్తారు. ధాన్యం రాకను పూర్తిగా అరికట్టేందుకు చర్యలు తీసుకుంటున్నాం.

సీఐటీయూ ఆధ్వర్యంలో ప్రధాని దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-నకిరేకల్



కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్, విద్యుత్ సవరణ బిల్లు 2022ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక మెయిన్ సెంటర్‌లో ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు వంటిపాక వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అనుసరిస్తుందని విమర్శించారు. దేశ స్వాతంత్రానికి ముందు ఆ తర్వాత కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 రకాల కార్మిక చట్టాలను తీసుకొచ్చుకున్నామన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఆ చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్‌గా మార్చడం కార్మికుల హక్కులను హరించి వేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు, తాడ్వాయి రాములు, బీ.కృష్ణ, మల్సూరు, వీరయ్య, నాగార్జున, సైదులు, మల్లయ్య, గట్టయ్య పాల్గొన్నారు.

పేపర్ లీకేజీలు బీజేపీ కుట్ర

- బంగారు తెలంగాణను దెబ్బ తీసే కుతంత్రాలు

నవతెలంగాణ-నకిరేకల్



రాష్ట్రంలో పేపర్ లీకేజీల వెనక బీజేపీ కుట్ర ఉందని స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య విమర్శించారు. బుధవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కట్టంగూరు మండలం మునుకుంట్ల గ్రామం నుండి వివిధ పార్టీల నాయకులు 50 కుటుంబాలు వైస్ ఎంపీపీ గడుసు కోటిరెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చిరుమర్తి సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిరుమర్తి వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బంగారు తెలంగాణను అధోగతిపాలు చేసేందుకు బీజేపీ కుట్రలు చేస్తున్నదని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వంపై అసత్య ప్రచారం చేయటమే ఆ పార్టీ పనిగా పెట్టుకున్నదని ధ్వజమెత్తారు. పేపర్ లీకేజీలకు పాల్పడిన వారి పట్ల ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తున్నదని, ఇందులో ఎవరికి ఎటువంటి అనుమానాలు అవసరం లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ తరాల బలరాం, మండల అధ్యక్షుడు ఏడుకొండలు, పున్నం రాజు సత్యనారాయణ, గడ్డగూటి ఆంజనేయులు, వల్లపు లింగయ్య, శివ, ముడుసు వెంకట రాములు ఉన్నారు.



అనాజీపురంలో బలగం సినిమా ప్రదర్శన

- కంటనీరు పెట్టుకున్న గ్రామస్తులు
- గ్రామస్థులతో భావోద్వేగాలను పంచుకున్న సర్పంచ్ చెన్ను శ్రీనివాసరెడ్డి

నవతెలంగాణ-పెన్‌పహాడ్

ఇటీవల మానవ సంబంధాలను ఆవిష్కరించిన బలగం సినిమాను మండలంలోని అనాజిపురం గ్రామంలో పంచాయతీ కార్యాలయం వద్ద మంగళవారం రాత్రి ప్రదర్శించారు. గ్రామస్తులతో కలిసి సినిమాను వీక్షించిన సర్పంచ్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ చిన్న, చిన్న స్వార్థాలతో, ద్వేషాలతో దూరం అవుతున్న బంధాలకు బలగం సినిమా కనువిప్పు కలిగిస్తుందన్నారు. పల్లెల్లో ప్రతి గడపను తాకేలా, నిజమైన సంఘటనలను కళ్లకు కట్టేలా చూపించారని అన్నారు. మానవ సంబంధాలను పెంచేలా ఉన్న సినిమాను చూస్తూ చిన్నా, పెద్దా తేడా లేకుండా అందరూ కన్నీరు పెట్టుకుని భావోద్వేగాలను పంచుకున్నారు.

సామాజిక న్యాయవారోత్సవాలను జయప్రదం చేయండి



కోదాదరూరల్:ఈనెల 6 నుండి 14వ తేదీ వరకు జరిగే సామాజిక న్యాయవారోత్సవాలను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు ముత్యాలు కార్మికులకు పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని కూరగాయల మార్కెట్‌లో వారోత్సవాల కరపత్రాలను ఆయన విడుదల చేసి మాట్లాడారు. కార్మిక ఉద్యమ నేత, సీఐటీయూ వ్యవస్థాపక అధ్యక్షులు బీటీ రణదీవే వర్ధంతి ఏప్రిల్ 6 నుండి ఏప్రిల్ 11 జ్యోతి బాపులే జయంతిని కలుపుకొని భారత రాజ్యాంగ నిర్మాత సామాజిక ఉద్యమకారుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి ఏప్రిల్ 14 వరకు సీఐటీయూ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా సామాజిక వారోత్సవాలు నిర్వహించాలన్నారు. కుల వివక్ష అణిచివేత దోపిడీలకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా క్యాంపియన్ చేసి రాజ్యాంగాన్ని సామాజిక న్యాయాన్ని కాపాడుకుందామని, మనువాదాన్ని మట్టు పెడదామని కుల వివక్షతను అంతం చేసి మతోన్మాద విచ్ఛిన్నకర శక్తులను ప్రతిఘటించి కార్మిక వర్గం ఐక్యంగా కాపాడుకుందాం అనే అంశంపై మండల స్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు సెమినార్లు, సదస్సులు, వర్ధంతులు నిర్వహించాలని తెలిపారు. నేటి నుండి 14 వరకు నిర్వహించే మహానుభావుల వర్ధంతులలో జయంతిలలో కార్మికులు, ప్రజలు, ప్రజా సంఘాల నాయకులు, ప్రజాతంత్ర వాదులు, ఉద్యోగులు, మేధావులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, వెంకన్న, ఏసోబు, వెంకటేశ్వర్లు, వీరబాబు, ఉపేందర్, సత్తిరెడ్డి, శరభందర్ రెడ్డి, రాంబాబు ,సైదులు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారంలో కొనసాగే నైతిక హక్కు లేదు

తుంగతుర్తి:కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారంలో కొనసాగే నైతిక హక్కు లేదని సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు తిరుమలప్రగడ అనురాధ కిషన్ రావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఒకరినొకరు విమర్శించుకోవడమే తప్ప అభివృద్ధి శూన్యమన్నారు. పేపర్ లీకేజీలకు బాధ్యత వహిస్తూ కేసీఆర్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.నష్టపోయిన నిరుద్యోగులకు పరిహారం చెల్లించాలని కోరారు. వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం తప్పదని అన్నారు.

ట్రాన్స్ పోర్ట్ రంగ కార్మికుల సంక్షేమ చట్టం అమలు చేయాలి

- సీఐటీయూ జిల్లా కోశాధికారి దోనూరి నర్సిరెడ్డి



సంస్థాన్ నారాయణపురం:ట్రాన్స్ పోర్ట్ రంగ కార్మికుల సంక్షేమ చట్టాలను అమలు చేయడంలో పాలకులు నిర్లక్ష్యం చేస్తున్నాయని సీఐటీయూ జిల్లా కోశాధికారి దోనూరు నర్సిరెడ్డి విమర్శించారు. బుధవారం మండల కేంద్రంలో వడ్డేపల్లి రాములు అధ్యక్షతన జరిగిన చెన్నగిరి లక్ష్మీనరసింహస్వామి ట్రాలీ ఆటో డ్రైవర్స్ సమావేశం ఆయన మాట్లాడారు. ట్రాన్స్‌పోర్ట్ రంగ కార్మికుల సంక్షేమం కోసం సమగ్ర శాసనం చేయాలన్నారు.ప్రభుత్వం తగిన ఉపాధి కల్పించకపోవడంతో చదువుకున్న యువత అత్యధిక మంది ట్రాన్స్పోర్ట్ రంగంలో డ్రైవర్లుగా పనిచేస్తున్నారన్నారు.నిత్యం ప్రమాదాలతో సహజీవనం గడుపుతున్నారన్నారు.పొద్దంతా పనిచేసిన వీరికి వచ్చే డబ్బులను ప్రభుత్వాలు డీజిల్ పెట్రోల్ ధరలు పెంచి దోచుకుంటున్నారన్నారు. ఫైనాన్స్ వ్యాపారుల వద్ద అప్పులు తెచ్చిన అప్పులు తీర్చలేక ఇబ్బందులకు గురవుతున్నారు అన్నారు. ట్రాన్స్‌పోర్ట్ రంగ కార్మికులకు వడ్డీ లేని రుణాలు ఇవ్వాలన్నారు.ప్రభుత్వమే రూ.10 లక్షల ప్రమాద బీమా వర్తింపజేయాలన్నారు.అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా వడ్డపల్లి రాములు,ఉపాధ్యక్షులుగా చిలివేరు నరసింహ,కార్యదర్శిగా చింతకింది నరసింహ,సహాయ కార్యదర్శిగా జనగాం నరసింహ,ప్రచార కార్యదర్శిగా రావుల అంజి,కమిటీ సభ్యులుగా రాపోలు బిక్షం, చెరుకుపల్లి యాదగిరి, కొర్ర నానలను ఎన్నుకున్నారు.

సీతారాం ఏచూరిని కలిసిన సీఐటీయూ నాయకులు

నవతెలంగాణ-మర్రిగూడ



ఢిల్లీలో జరుగుతున్న మజ్దూర్ కిసాన్ ర్యాలీకి వెళ్లిన సీఐటీయు నాయకులు బుధవారం ఢిల్లీలోని సీపీఐ(ఎం) కేంద్ర కార్యాలయంలో సీపీఐ(ఎం) జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు సిహెచ్.లక్ష్మీనారాయణ, పీఎస్ఎం జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి, సీపీఐ(ఎం) మర్రిగూడ మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

7న సీపీఐ నియోజకవర్గ సమావేశం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

సీపీఐ నియోజకవర్గ కౌన్సిల్ సమావేశం నకిరేకల్‌లోని శకుంతల ఫంక్షన్ హాల్‌లో 7న జరగనున్నట్లు సీపీఐ మండల కార్యదర్శి పెండ్యాల శంకర్ తెలిపారు. బుధవారం సీపీఐ పల్లెపాడు గ్రామశాఖ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపైన, నియోజకవర్గంలో పెండింగ్లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులు, దళిత బంధు అమలు తదితర అంశాల పైన చర్చించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ సమావేశానికి మండల కమిటీ సభ్యులు, ప్రజాసంఘాల బాధ్యులు హాజరు కాగలరని ఆయన కోరారు. ఈ సమావేశంలో ధార లక్ష్మయ్య, వనం శివరాములు, వనం వాసుదేవ్, మిట్ట పిచ్చిరెడ్డి, వెంకటయ్య, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో కల్లోలం సృష్టించడానికి చేసిన కుట్ర

- బండి సంజయ్ అడ్డంగా దొరికాడు
- రాక్షస క్రీడల్లో భాగంగా పేపర్ లీకేజీలు
- ఇది దేశంలో బీజేపీకే సాధ్యం
- విలేకరుల సమావేశంలో మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

తెలంగాణ రాష్ట్రంలో కల్లోలం సృష్టించడానికే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని, అందులో భాగంగానే లక్షలాది మంది విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతూ పేపర్ లీకేజీలకు పాల్పడుతుందని, దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు భయాందోళనకు గురవుతున్నారని ఇది ముమ్మాటికి బీజేపీ కుట్రేనని విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్వరెడ్డి ఆరోపించారు. బుధవారం నల్లగొండ జిల్లా కేంద్రానికి వచ్చిన ఆయన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, తెలంగాణ తల్లి విగ్రహాలను ఆవిష్కరించిన అనంతరం శాసనసభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డితో కలిసి విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో పేపర్ లీకేజీలు బీజేపీ కుట్రలో భాగంగానే జరుగుతున్నాయని పేర్కొన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ ఒక అనుచరున్ని పంపి, మైనర్ బాలుని ద్వారా పేపర్ లీకేజీకి పాల్పడి బీజేపీ అనుబంధ విద్యార్థి సంఘాల నాయకులతో యూనివర్సిటీలకు చేరవేసి వాట్సాప్‌ల ద్వారా ప్రచారం చేయాలని, మీడియాకు ఫోన్ చేసి క్లిప్పింగ్లు వేయాలని చెప్పడంతో అడ్డంగా దొరికిపోయాడని, అందుకే అరెస్టు చేసినట్లు పేర్కొన్నారు. గతంలో ఎక్కడో ఓచోట పరీక్షల్లో ఉత్తీర్ణులు కాలేమనే భయంతో పేపర్ లీకేజీలు జరిగాయే తప్ప మొదటిసారిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని బదలాం చేయాలనే రాక్షస క్రీడల్లో భాగంగా పేపర్ లీకేజ్‌లకు పాల్పడుతున్నారని, ఇది దేశంలో బీజేపీకే సాధ్యమైందని విమర్శించారు. టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీలో అరెస్ట్ అయిన నిందితుడు బీజేపీకి సంబంధించిన వ్యక్తి అని, పదవ తరగతి మొదటి పరీక్ష లీకేజీకి సంబంధించి బీజేపీ అనుబంధ సంఘాలకు సంబంధించిన వ్యక్తి అని తెలిసిన ఎలాంటి రాజకీయ ఆరోపణలు చేయలేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు కేసీఆర్‌పై చూపిస్తున్న అభిమానం, బీఆర్ఎస్ పార్టీగా అవతరించిన తర్వాత రాష్ట్రంలోనే కాకుండా దేశవ్యాప్తంగా కేసీఆర్‌కు వస్తున్న ఆదరణను చూసి రాష్ట్రంలో కల్లోలం సృష్టించడానికే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కుట్ర పన్నుతున్నట్లు స్పష్టంగా అర్థం అవుతుందని ప్రజలు గమనించాలన్నారు. ఇంత జరిగిన తప్పించుకోవాలని చూస్తే తెలంగాణ ప్రజల ముందు నవ్వుల పాలు కాక తప్పదన్నారు. పేపర్ లీకేజ్‌ల సంఘటనలు బీజేపీకి సంబంధం లేనట్లయితే బండి సంజయ్‌ని పార్టీ అధ్యక్ష పదవి నుండి తక్షణం తొలగించాలని, వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.



సాగులో లేరనే సాకుతో పోడు హక్కు పత్రాలు ఆపడం సరికాదు

- తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రమావత్ నరేష్‌నాయక్

నవతెలంగాణ-పెద్దవూర



నల్లగొండ జిల్లాలో పోడు రైతులు సాగులో లేరనే సాకు తోటి ఫారెస్ట్ అధికారులు అర్హులైన రైతుల లిస్టులను జిల్లాకు పంపియ్యకుండా ఇబ్బంది పెట్టడం సరికాదని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రమావత్ నరేష్ నాయక్ అన్నారు. బుధవారం స్థానిక రైతుల తోటి వారు మాట్లాడుతూ అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి కేసీఆర్ దరఖాస్తు చేసుకున్న గ్రామ ఎఫ్ఆర్సీ కమిటీ గ్రామపంచాయతీ తీర్మానం చేసి పంపిన రైతులందరికీ అక్కుపత్రాలు ఇస్తున్నామని చెప్పారని కానీ కిందిస్థాయి ఫారెస్ట్ అధికారులు ఎఫ్ఆర్సీ కమిటీ సూచనలను పాటించకుండా వారి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. అత్యధిక శాతం రైతులకు పట్టాలు ఇవ్వొద్దనే ఉద్దేశంతో సాగులో లేరనే సాకు తోటి ప్రభుత్వానికి తప్పుడు సమాచారం పంపిస్తున్నారని ఆరోపించారు. ఏదైనా రైతుకు హక్కు పత్రాలు రాకుంటే ఆ రైతుకు సంబంధించిన కారణాలతో లిఖితపూర్వకమైన హామీ ఇవ్వాలని ఎఫ్ఆర్సీ కమిటీ అటవి హక్కుల చట్టంలో పేర్కొన్నారని గుర్తు చేశారు. దీన్ని అధికారులు పాటించకపోవడం అన్యాయమన్నారు. ప్రతి రైతుకు హక్కు పత్రాలు ఇచ్చేంతవరకు తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో వారికి అండగా ఉంటామని, హక్కు పత్రాల ఇచ్చే వరుకు ఉద్యమిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలోతెలంగాణ గిరిజన సంఘం మండల ఉపాధ్యక్షులు రమావత్ రాందాస్ నాయక్, హనుము, రమేష్, కేశ్య, మంగళ, రాజేందర్, లక్ష్మణ్, బిక్కు, శ్రావణి, కమల, భారతి తదితరులు పాల్గొన్నారు.

తులసిరాం మృతి హమాలీ సంఘానికి తీరని లోటు



నవతెలంగాణ-మిర్యాలగూడ

ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఎఫ్‌సీఐ హమాలి కార్మిక సంఘం వ్యవస్థాపకులు మాలోతు తులసి రామ్ నాయక్ మృతి హమాలీ కార్మిక సంఘానికి తీరని లోటని బంజారా ఉద్యోగుల సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షులు మాలోత్ దశరథ నాయక్ అన్నారు. బుధవారం మండలంలోని జంకుతండాలో తులసిరాం నాయక్ సంతాప కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రవీందర్ నాయక్, జబ్బర్ నాయక్ బాలనాయక్ బద్రునాయక్ శంకర్ నాయక్, నాగు నాయక్, భీమ్లా నాయక్, ఆయన కుమారులు బాలాజీ నాయక్, రమేష్ నాయక్, విజయ్ నాయక్, రాగ్య నాయక్, దాశ్య నాయక్ గ్రామస్తులు పాల్గొన్నారు.

7న భావ ప్రకటన స్వేచ్ఛపై చర్చా కార్యక్రమం

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

ఈనెల 7న భావ ప్రకటన స్వేచ్ఛ అనే అంశంపై చర్చ కార్యక్రమాన్ని నల్లగొండలోని యూటీఎఫ్ భవనంలో సాయంత్రం 5.30 గంటలకు నిర్వహిస్తున్నట్లు తెలంగాణ పౌర స్పందన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి మోత్కూరు శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ప్రకృతి కవి, వాగ్గేయకారులు జయరాజు, విశిష్ట అతిథులుగా విజ్ఞాన దర్శిని అధ్యక్షులు, స్వేచ్ఛ జేఏసీ కన్వీనర్ రమేష్, కవి విమర్శకులు, సాహిత్య చరిత్రకారులు డాక్టర్ సుంకిరెడ్డి నారాయణరెడ్డి, కవి విమర్శకులు సామిడి జగన్‌రెడ్డి, ఇతర కవులు, విమర్శకులు వాగ్గేయకారులు, సామాజిక అధ్యయన వేదిక, ఐద్వా, కుల వివక్ష పోరాట సమితి, అభ్యుదయ అధ్యయన వేదిక, తదితర సంఘాల ప్రతినిధులు, ఇతర రచయితలు పాల్గొంటారని సకాలంలో కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు.

కాంగ్రెస్ మండల అధ్యక్షునిగా శ్రీనివాస్‌రెడ్డి




నవతెలంగాణ-నార్కట్‌పల్లి

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షునిగా పట్టణానికి చెందిన ఎంపీటీసీ పాశం శ్రీనివాస్‌రెడ్డిని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు కే.శంకర్ నాయక్ నియమించినట్లు ఆయన ప్రకటించుకున్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా వివేకానంద సంఘం అధ్యక్షునిగా, ఎంపీటీసీగా ప్రజలకు చేసిన సేవలను గుర్తించి తనకు మండల పార్టీ అధ్యక్షునిగా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు యనమల రేవంత్‌రెడ్డి ఆదేశానుసారం జిల్లా అధ్యక్షులు నియామక పత్రాన్ని జారీ చేసినట్లు పేర్కొన్నారు. తనపై నమ్మకం ఉంచి అధ్యక్షునిగా నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షులు రేవంత్ రెడ్డికి జిల్లా అధ్యక్షులు శంకర్ నాయక్, భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ ఐత రాజు యాదయ్య, ఏపీ లింగోటం సర్పంచ్ నూకల శంకర్, నాయకులు ధార యాదయ్య, వేముల సత్తయ్య, వేముల నరసింహ, ప్రజ్ఞాపురం సత్యనారాయణ , మామిడి సుధాకర్ రెడ్డి, సుభాష్ రెడ్డి ,వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

నవతెలంగాణ-మునుగోడు



ఆరోగ్య సమస్యలతో ఆపదలో ఉన్న కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్ వరంగా ఉపయోగపడుతున్నాదని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని కొరటికల్ గ్రామంకు చెందిన బొల్లం కృష్ణయ్య కి ముఖ్యమంత్రి సహాయక నిధి ద్వారా మంజూరు అయినా 20 వేల చెక్‌ను హైదరాబాదులోని తమ నివాసం వద్ద లబ్దిదారునికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం సీఎం సహాయ నిధిని పేద ప్రజలకు అందించలేదని ఆరోపించారు. దేశంలో రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ మామిళ్ళ వెంకటరెడ్డి, ఉప సర్పంచ్ ఎల్లంకి యాదగిరి, అయితరాజు పర్వతం. ఎల్లంకి శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

గిరిబాబు మృతికి సంతాపం

నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని మంగళపల్లి గ్రామానికి చెందిన గాదరి గిరిబాబు అనారోగ్యంతో మృతి చెందారు. బుధవారం స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం గ్రామానికి చెందిన తండ్రి సుధాకర్ తండ్రి నరసయ్య ఇటీవల మరణించడంతో కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట సర్పంచ్ ప్రగడపు నవీన్‌రావు, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలి

- కార్మిక హక్కులను కాలరాయడం దుర్మార్గమైన చర్య
- కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి
- రైతాంగానికి కనీసం మద్దతు ధర చట్టం తేవాలి
- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య
- చలో ఢిల్లీ ధర్నాకు సంఘీభావంగా జిల్లా పలుచోట్ల నిరసన కార్యక్రమాలు


నల్లగొండ కలెక్టరేట్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

దేశంలో బీజేపీ నాయకత్వంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతాంగ, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటించడానికి ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య పిలుపునిచ్చారు. బుధవారం చలో ఢిల్లీ పార్లమెంటు ముందు జరుగుతున్న ధర్నాకు సంఘీభావంగా సీఐటీయూ నల్లగొండ పట్టణ సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో నెహ్రూ గంజ్ హమాలి ఆఫీస్ దగ్గర నల్లజెండాలు, ప్లే కార్డులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగ సత్తయ్య మాట్లాడారు. మోడీ ప్రభుత్వం 2వ సారి అధికారంలోకి వచ్చిన తర్వాత రైతాంగ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను వేగంగా అమలు చేస్తుందని విమర్శించారు. ఎన్నికల ముందర ధరలు తగ్గిస్తానని, యాటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని, నల్లధనం తెచ్చి ప్రతి కుటుంబం అకౌంట్లో 15 లక్షలు వేస్తామని వాగ్దానాలు చేసిన మోడీ వాగ్దానాలకు భిన్నంగా కార్పొరేట్ అనుకూల ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తుందని ఈ విధానాలను ప్రతిఘటించడానికి దేశవ్యాప్తంగా ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లను రద్దు చేయాలన్నారు రైతాంగానికి కనీస మద్దతు ధర తేవాలని డిమాండ్ చేశారు. దేశ సంపదను కార్పొరేట్లకు దోచి పెట్టే విధానాలపై మతోన్మాద రాజకీయాలపై ప్రజలు సమర శంఖం పూరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు అద్దంకి నరసింహ, హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షులు అవురేషు మారయ్య ,కార్యదర్శి కాడింగు రవి ,వీరబాబు, నాగరాజు , సురేష్, వెంకన్న, కృష్ణయ్య, వీరయ్య, తదితరులు పాల్గొన్నారు.


మాడుగులపల్లి

మిర్యాలగూడ : దేశంలో బీజేపీ నాయకత్వంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతాంగ, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటించడానికి ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని సీఐటీయూ, రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పిలుపునిచ్చారు. బుధవారం చలో ఢిల్లీ పార్లమెంటు ముందు జరుగుతున్న ధర్నాకు సంఘీభావంగా సీఐటీయూ ఆధ్వర్యంలో రైల్వే హమాలీలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి మాట్లాడారు. . ఈ ధర్నాతోనైనా కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను మానుకోవాలని, ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు జగదీశ్వర్‌రెడ్డి, నాయకులు తిరుపతి రామూర్తి, ధనావత్ బాబు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

దామరచర్ల : మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ,రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో దామరచర్ల లో బుధవారం నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి దయానంద్, ఉపాధ్యక్షుడు సుబాని, రవి, గ్రామపంచాయతీ వర్కర్స్ మండల నాయకులు శ్రీరాములు, నాగయ్య జోలమ్మ, పాపయ్య, మేరమ్మ, ఆశా వర్కర్స్ జిల్లా కమిటీ సభ్యురాలు మహేశ్వరి జయమ్మ, పద్మ, శారద, శ్రీదేవి, సీఐటీయూ మండల ఉపాధ్యక్షులు ఎస్కే సుభాని, రవి తదితరులు పాల్గొన్నారు.


మిర్యాలగూడ

మాడుగులపల్లి :మండల కేంద్రంలో హమాలీ కార్మికులు, భవన నిర్మాణ కార్మికుల సమక్షంలో బుధవారం ఢిల్లీలో జరుగుతున్న కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఢిల్లీలో ధర్నా నిర్వహించారు. ఆ ధర్నాకు సంఘీభావంగా సీఐటీయూ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నల్ల క్లాత్తో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా నాయకులు రొండి శ్రీనివాస్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో హమాలీ సంఘం మండల అధ్యక్షులు పుల్లెంల రాజు, కార్యదర్శి మాడుగుల యాదయ్య, సీఐటీయూ కన్వీనర్, ఖమ్మంపాటి పరశురాములు, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు గడగోజు వెంకటాచారి, మల్లారెడ్డి, సైదులు, జానయ్య, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దేవరకొండ : కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ లను రద్దుచేసి, రైతాంగాన్ని కనీసం మద్దతు ధర చట్టం చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి నల్ల వెంకటయ్య డిమాండ్ చేశారు. బుధవారం చలో ఢిల్లీ పార్లమెంటు మందు జరుగుతున్న ధర్నాకు సంఘీభావంగా సీఐటీయూ మండల కమిటీ ఆధ్వర్యంలో నల్ల జెండాలు, ప్లే కార్డులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో శ్రావణ్ ,శ్రీను, లింగంపల్లి లాలయ్య, వెంకటరమణ, శేఖర్, రమావత్ రాజు ,నరసింహ, మారయ్య, రవి ,వీరబాబు ,నాగరాజు, సురేష్, వెంకన్న, కృష్ణయ్య వీరయ్య ,తదితరులు పాల్గొన్నారు.


దేవరకొండ

చిట్యాలటౌన్ : కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను అన్ని వర్గాల ప్రజలు వ్యతిరేకించాలని కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు జిట్ట నగేష్ కోరారు. చిట్యాలలో బుధవారం సీఐటీయు, రైతు, వ్యవసాయ కార్మిక సంఘంల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా నగేష్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు అరూరి శీను, కత్తుల లింగస్వామి, ఐతరాజు నర్సింహ, జిట్ట సరోజ, రమాదేవి, అండాలు, కడగంచి నర్సింహ, ఏళ్ళ మారయ్య పాల లక్ష్మయ్య ఏనుగు వెంకట్ రెడ్డి,పొట్లపల్లి నాగయ్య, జిట్ట స్వామి, ముత్తయ్య వెంకన్న తదితరులు పాల్గొన్నారు.


చిట్యాలటౌన్


దామరచర్ల

ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ 116 వ జయంతి వేడుకలు


మిర్యాలగూడ

నవతెలంగాణ-మిర్యాలగూడ

అణగారిన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన భారత మాజీ ఉప ప్రధాన మంత్రి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 116 వ జయంతి సందర్భంగా బుధవారం మిర్యాలగూడ పట్టణంలోని వై జంక్షన్ నందు గల జగ్జీవన్ రామ్ విగ్రహానికి శాసన సభ్యులు నల్లమోతు భాస్కర్‌రావు , తెలంగాణ రాష్ట్ర అగ్రోస్ చైర్మెన్ తిప్పన విజయసింహ రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ తిరునగరు భార్గవ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మండల పరిషద్ కార్యాలయం నందు ఎంపీపీ నూకల సరళ హనుమంత్‌రెడ్డి, ఎంపీడీఓ జ్యోతి లక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో పాల్గొని జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ కుర్ర విష్ణు, చింతల వెంకటేశ్వర్లు, కొండేటి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.


మిర్యాలగూడ కేవీపీఎస్ ఆధ్వర్యంలో...

కేవీపీఎస్ ఆధ్వర్యంలో...

75 ఏళ్ల స్వతంత్ర భారత అవనిలో దళితులపై ఇంకా వివక్షతే కొనసాగుతుందని కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు రేముడాల పరశురాములు అన్నారు. మహనీయుడు మాజీ ఉప ప్రధాని దళిత ముద్దుబిడ్డ జగ్జీవన్ రావు 116 వ జయంతి సందర్భంగా కేవీపీఎస్ ఆధ్వర్యంలో జగ్జీవన్‌రావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. బాబు జగ్జీవన్ రావు ఆశయాలని ముందుకు తీసుకు పోవాలంటే ముందుగా కుల వివక్షతను రూపుమాపాలన్నారు. ఆనాడు కార్మిక మంత్రిగా ఉండి కార్మికులకు అనేకమైనటువంటి చట్టాలు తీసుకొస్తే ఈనాడు బీజేపీ ప్రభుత్వం కార్మిక చట్టాలను కాలరాస్తూ పని గంటలను పెంచుతూ కార్మికుల చట్టాలను తుంగలో తొక్కుతున్న బీజేపీ ప్రభుత్వం మతోన్మాదంగా మారిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు కోడి రెక్క మల్లయ్య జిల్లా కమిటీ సభ్యులు దైద దేవయ్య, బొంగరాల వెంకన్న, దైద జనార్ధన్, ఏసుబాబు, పాపారావు తదితరులు పాల్గొన్నారు.

షెడ్యూల్డ్ కులాల ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో...

బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి ఉత్సవాలు స్థానిక మిర్యాలగూడ షెడ్యూల్డ్ కులాల ఉద్యోగుల సంక్షేమ సంఘం డివిజన్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్తు బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి, జిల్లా అధ్యక్షులు మారం శ్రీనివాస్, సంగం డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు మాడుగుల శ్రీనివాస్ కొత్తపల్లి బాబురావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అవి గాయకులు రావిరాల అంజయ్య, ఒడిగ ఆమోస్, మిర్యాలగూడ పట్టణ యాదవ సంఘం అధ్యక్షులు చేగుండి మురళి, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు రమణాల పరశురాములు, సంఘం నాయకులు పేరపాక కృష్ణ, దైద వెంకటరత్నం, గుడిపాటి శ్రీరాములు, జెట్టి దాసు, మాలోతు హనుమ, పేరం దాసు, తదితరులు పాల్గొన్నారు.

సీఐటీయూ, పెన్షనర్ల ఆధ్వర్యంలో...

జగ్జీవన్ రామ్ సేవలు మరువలేనిదని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి, పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షులు జగదీష్ చంద్రలు అన్నారు. జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా వై జంక్షన్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉప ప్రధానిగా అనేక సేవలు అందించారన్నారు. దేశ అభివృద్ధిలో ఆయన పాత్ర కీలక మన్నారు. ఆయన చూపిన మార్గాన్ని ఎంచుకొని ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా నాయకులు రాగిరెడ్డి మంగా రెడ్డి, పెన్షనర్ల సంఘం జిల్లా నాయకులు వాడపల్లి రమేష్, వల్లా బిక్షం, బాబు నాయక్ తదితరులు పాల్గొన్నారు.


చిట్యాలటౌన్

చిట్యాలటౌన్ : డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ సమ సమాజ స్థాపన కోసం కృషి చేసిన మహానుభావులలో ఒకరిగా ఉన్నారని కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు జిట్ట నగేష్ అన్నారు. చిట్యాలలో బుధవారం కేవీపీఎస్ ఆధ్వర్యంలో జరిగిన జగ్జీవన్ రామ్ జయంతి సభకు ఆయన హాజరై మాట్లాడారు. అనంతరం ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు అరూరి శీను, జిట్ట సరోజ, కత్తుల లింగస్వామి, ఐతరాజు నర్సింహ, పాల లక్ష్మయ్య, అండాలు, శోభ, కడగంచి నర్సింహ, ఏళ్ళ మారయ్య, స్వామి, ఇందిరమ్మ, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

శివనేనిగూడెంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో డాక్టర్ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాల వేసి జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు బొబ్బిలి సుధాకర్‌రెడ్డి, గ్రామశాఖ నాయకులు చొప్పరి లింగయ్య, పాలమాకుల అర్జున్, వెంకట్‌రెడ్డి, పోతులూరి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


నకిరేకల్

నకిరేకల్ : బాబు జగ్జీవన్ రామ్ 116 వ జయంతిని పురస్కరించుకొని నకిరేకల్ పట్టణంలోని ఆయన విగ్రహానికి వివిధ పార్టీలు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకలలో స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప నాయకుడు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు.



నల్లగొండ కలెక్టరేట్

గొప్ప దార్శనికుడు బాబు జగ్జీవన్ రామ్ : వేముల

భారత మాజీ ఉప ప్రధాని జగ్జీవన్‌రావు జీవితం స్ఫూర్తిదాయకమని దళిత సమాజ అభివృద్ధి కోసం ఆయన చేసిన సేవలు గొప్పవని మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం కొనియాడారు. బుధవారం జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ పూజర్ల శంభయ్య, స్థానిక కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

కేవీపీఎస్ ఆధ్వర్యంలో...

జగ్జీవన్ రావ్ జయంతి వేడుకలను పురస్కరించుకొని కేవీపీఎస్ ఆధ్వర్యంలో బుధవారం ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా కమిటీ సభ్యులు ఒంటెపాక కృష్ణ, నాయకులు ఒంటెపాక వెంకటేశ్వర్లు, ఏర్పుల రాజేశ్వర్, వివిధ ప్రజా సంఘాల నాయకులు రాచకొండ వెంకట్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


నార్కట్‌పల్లి

నల్లగొండ కలెక్టరేట్ : డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 116 వ జయంతి వేడుకలు జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి జిల్లా అదనపు కలెక్టర్లు భాస్కరరావు, ఖుష్బు గుప్తా పూలమాల వేసి ఘనంగా నివాళులు నడిపించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : విద్యార్థులు అధ్యాపకులు మహనీయుల చరిత్రని అధ్యయనం చేసి వారి నుంచి స్ఫూర్తిని పొంది భవిష్యత్తుకి బాటలు బాటలు వేయాలని. మహాత్మ గాంధీ యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య సిహెచ్ గోపాల్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో ఎస్సీ ఎస్టీ సెల్ ఎన్ఎస్ఎస్ఎల్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. బాబు జగ్జీవన్ చిత్రపటానికి పూలమాల నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆచార్య కృష్ణారావు, ఎస్సీ, ఎస్టీ సెల్ డైరెక్టర్ ఎన్ఎస్ఎస్ సెల్లు డైరెక్టర్ డాక్టర్ మద్దిలేటి, ఆచార్య అల్వాల రవి, హాస్టల్ డైరెక్టర్ డాక్టర్ ప్రేమ్ సాగర్ గణిత విభాగ అధిపతి డాక్టర్ హైమావతి ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ సైదులు గారు డాక్టర్ మచ్చేందర్ , ఇతర అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

11న గ్రామీణ వైద్యుల మహాసభ

నవతెలంగాణ-హుజూర్‌నగర్

ఈనెల 11న సూర్యాపేటలో ఆర్ఎంపీపీ ఎంపీ గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం మహాసభ జరుగుతుందని తెలంగాణ గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జోనల్ కన్వీనర్ సోము శ్రీనివాసరెడ్డి తెలిపారు. బుధవారం పట్నంలో సింగినాం రామకృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ మహాసభకు విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి , ఎంపీ బడుగు లింగయ్య యాదవ్, కోటాచలంతో పాటు గ్రామీణ వైద్య సంఘం రాష్ట్ర నాయకులు హాజరవుతున్నారని, పెద్ద ఎత్తున ఈ మహాసభకు గ్రామీణ వైద్యులు తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కరపత్రాన్ని విడుదల చేశారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి



కోదాడరూరల్:రబి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని సామాజిక ఉద్యమకారుడు కొల్లు వెంకటేశ్వరరావు బుధవారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. రైతులు ఆరుగాలం కష్టించి పండించిన యాసంగి పంట కోతలు ప్రారంభమై పదిహేను రోజులవుతున్నా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించకుండా ప్రభుత్వం ఉదాశీనంగా వ్యవహరించడం దారుణమని విమర్శించారు. అధికారులు తక్షణమే స్పందించి గోనె సంచుల కొరత లేకుండా సప్లై చేసి, అన్ని మౌళిక సదుపాయాలు కల్పించి కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని పేర్కొన్నారు.

విద్యతోనే జీవితానికి వెలుగని చాటి చెప్పిన నేత జగ్జీవన్ రామ్



• **రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి**

నవతెలంగాణ-సూర్యాపేట

ఆనాటి సమాజంలో చదువుకు దూరమై దుర్భర జీవితాన్ని గడుపుతున్న.. పీడిత దళిత దీన జనుల కోసం శ్రమించిన సంస్కరణల యోధుడు జగ్జీవన్ రామ్ అని ఆయన జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి అన్నారు. బాబూ జగ్జీవన్ రామ్ 116వ జయంతి సందర్భంగా బుధవారం స్థానిక కొత్తబస్టాండ్ వద్ద గల విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.

భారతదేశంలో వలసవాదానికి, సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా జరుగుతున్న స్వాతంత్రోద్యమ పోరాటంతో పాటు కుల నిర్మూలన, సామాజిక సంస్కరణ ఉద్యమాల్లో కీలకంగా పని చేసిన వ్యక్తి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని ఆయన అన్నారు. భారత దేశ స్వరాజ్య ఉద్యమంతో పాటు తదనంతరం జరిగిన దేశ పునర్నిర్మాణంతో ముడిపడిన ఆయన జీవితం రాజకీయ, సామాజిక, చారిత్రక ప్రాధాన్యత కలిగి ఉన్నదని కొనియాడారు.బాబూజీ స్ఫూర్తితో ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో ని తెలంగాణ ప్రభుత్వం సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తుందన్నారు. దేశమే ఆశ్చర్యపోయే రీతిలో ఫలితాలు సాధిస్తున్నాం అన్నారు..ఎక్కడా లేని విధంగా తెచ్చిన దళితబంధు నేడు దేశానికే ఆదర్శంగా నిలిచిందని మంత్రి పేర్కొన్నారు. జగ్జీవన్ ఆశయ సాధన కు మనమంతా కృషి చేయాలని ఈ సందర్భంగా మంత్రి పిలుపు నిచ్చారు. జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు, మాజీ శాసనసభ్యులు దోసపాటి గోపాల్, మునిసిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ, జెడ్పిటిసి జీడి బిక్షం లు మాట్లాడుతూ 116వ బాబు జగ్జీవన్ రామ్ చేసిన సేవలను కొనియాడారు, నేటి సమాజానికి ఆయన జీవితం స్ఫూర్తి దాయకమని తెలిపారు. అనంతరం జిల్లా వ్యాప్తంగా కులాంతర వివాహాలు చేసుకున్న 50 జంటలకు ప్రోత్సాహకం కింద కోటి రూపాయలను నగదు చెక్కు లను మంత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో డిసియంఎస్ చైర్మన్ వట్టే జానయ్య యాదవ్,జిల్లా గ్రంధాలయా చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్,అదనపు కలెక్టర్ మోహన్ రావు,మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరెని శ్రీనివాస్, గుడ్డేటి ఎల్లయ్య మాదిగ,తప్పెట్ల శ్రీరాములు, చిన్న శ్రీరాములు, తల్లమళ్ల హస్సన్ తదితరులు పాల్గొన్నారు.

సామాజిక వివక్షతకు వ్యతిరేకంగా పోరాడిన మహనీయుడు బాబు జగ్జీవన్‌రామ్



తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లు నాగార్జున రెడ్డి

భారతదేశంలో ఉన్న కుల వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప స్వాతంత్ర సమరయోధుడు సంఘసంస్కర్త రాజకీయ వేత్త బాబు జగ్జీవన్ రావ్ అని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లు నాగార్జున రెడ్డి అన్నారు. బాబు జగ్జీవన్ రావ్ 116వ జయంతి సందర్భంగా బుధవారం స్థానిక ఎం వి ఎన్ భవన్లో ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీహార్ రాష్ట్రం లోని జన్మించిన బాబు జగ్జీవన్ రావ్ తాను స్వయంగా కుల వివక్షను ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. పాఠశాలలో హిందువులకు, ముస్లింలకు, వెనుకబడిన వర్గాలకు వేరు వేరుగా మంచి నీటి కుండలను ఏర్పాటు చేయడాన్ని వ్యతిరేకించి కుండను పగులగొట్టి పాఠశాల స్థాయిలోనే అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి, ప్రజాసంఘాల నాయకులు కొలిశెట్టి యాదగిరిరావు, దీరావత్ రవి నాయక్, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, మట్టిపల్లి సైదులు,వేల్పుల వెంకన్న,మేకన బోయిన సైదమ్మ,ధనియాకుల శ్రీకాంత్, కొప్పుల రజిత,పల్లె వెంకటరెడ్డి, వట్టేపు సైదులు, దేవరం వెంకటరెడ్డి, మిట్టగడుపుల ముత్యాలు, చినపంగి నరసయ్య,పులుసు సత్యం,కందాల శంకర్ రెడ్డి,దుగ్గి బ్రహ్మం, రణపంగ కృష్ణ, రాపోలు సూర్యనారాయణ, భాస్కర్, ఉప్పలయ్య, హుస్సేన్, వజ్జే శ్రీను,బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

అణగారిన వర్గాల గొంతుక జగ్జీవన్ రామ్

మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్

ఆనాటి సమాజంలో చదువుకు దూరమై దుర్భర జీవితాన్ని గడుపుతున్న.. పీడిత దళిత దీన జనుల కోసం శ్రమించిన సంస్కరణల యోధుడు జగ్జీవన్ రామ్ అని ఆయన జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్ అన్నారు.బాబూ జగ్జీవన్ రామ్ 116వ జయంతి సందర్భంగా బుధవారం స్థానిక మునిసిపాలిటీ కార్యాలయంలో అయన విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన అనంతరం ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కమిషనర్ రామానుజు లారెడ్డి,వార్డు కౌన్సిలర్లు అనంతుల యాదగిరి, విక్రమ్,జ్యోతి శ్రీవిద్య, సిరివెళ్ల లక్ష్మీకాంతమ్మ,భరత్, పూర్ణ శశికాంత్,ఈ ఈ జి డి కె ప్రసాద్, డి ఈ సత్య రావు, ఆర్ ఐ శివరాంరెడ్డి, ఇంజనీరింగ్ సెక్షన్ ఎస్ ఎస్ ప్రసాద్, శానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, మున్సిపల్ ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బాబు జగ్జీవన్ రామ్ చేసిన పోరాటం మరువలేనిది

అట్టడుగు వర్గాల అభ్యున్నతి,అణగారిన ప్రజల సమాన హక్కుల కోసం డా బాబు జగ్జీవన్ రామ్ చేసిన పోరాటం మరువలేనిదని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎస్.సోమయ్య అన్నారు.బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా బుధవారం స్థానిక సంఘం కార్యాలయంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లాకోశాధికారి జి.వెంకటయ్య, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు జె.యాకయ్య,జిల్లాకార్య దర్శులు ఎస్. కె.సయ్యద్ బి.పాపిరెడ్డి,రమేష్,బి. ఆడమ్, ఆడిట్ కమిటీ సభ్యులు పల్లె.అనిల్ కుమార్,చిలక.రమేష్, కన్వీనర్ డి.లాలు, డి.శ్రీనివాసా చారీ, ఆర్.శ్రీను, డి.బాలాజీ,బి.ఆనంద్,ఎన్. సైదా, వై.లింగయ్య, అల్లి.నాగయ్య, ఎం.యాదయ్య,చల్లా. వెంకటేశ్వర్లు, ఎస్.అంజయ్య,ఎడ్ల.గోపయ్య, జె.జానయ్య తదితరులు పాల్గొన్నారు.

సుందరీకరణ పనులను వేగవంతం చేయాలి

• **రూ.20కోట్లతో పుల్లారెడ్డి చెరువు సుందరికరణ**

•**పచ్చదనంతో పాటు ప్రజలకు ఆహ్లాదం కల్పించాలి**

•**పనుల నాణ్యతతో చేపట్టాలి**

జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు



నవ తెలంగాణ-సూర్యాపేట

మినీ ట్యాంక్ బండ్ సుందరికరణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ యస్. వెంకట్రావు సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక పుల్లారెడ్డి చెరువు పై నిర్మిస్తున్న రెండవ మినీ ట్యాంక్ బండ్ పనులను ఆయన పరిశీలించి మాట్లాడారు.ప్రజలకు ఆహ్లాదాన్ని ఇచ్చేందుకు విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్ రెడ్డి పుల్లారెడ్డి చెరువు సుందరికరణ కోసం రూ.20 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. ప్రజలకు ఆహ్లాదంతో పాటు పచ్చదనం ఉట్టిపడేలా ట్యాంక్ బండ్ నిర్మాణాన్ని చేపట్టాలన్నారు. పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎస్ మోహన్ రావు, మున్సిపల్ కమిషనర్ రామానుజ రెడ్డి, ఆర్డీవో రాజేంద్ర కుమార్, తాసిల్దార్ వెంకన్న ఆర్ఐలు శ్రీధర్ ,శివరాంరెడి, సిబ్బంది పాల్గొన్నారు.

అన్ని గ్రామాల్లోనూ ఐకేపీ కేంద్రాలను ప్రారంభించాలి

•**సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి**



నవతెలంగాణ-సూర్యాపేట

జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలో వరి కోతలు ప్రారంభం అయినందున ప్రభుత్వం అన్ని గ్రామాలలో యుద్ద ప్రాతిపాదికన ఐకేపీ కేంద్రాలను ఏర్పాటు చేసి రైతాంగం పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసి ఆదుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక వెంకట నరసింహారెడ్డి భవన్ లో జరిగిన ఆ పార్టీ జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అనేక గ్రామాలలో వరి కోతలు ప్రారంభించి 15 రోజులు అవుతున్న నేటికి ఐకేపీ కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో రైతాంగం అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని వెంటనే కాంట వేసి బస్తాలను లిఫ్ట్ చేసి బిల్లులు వెంటనే వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. గన్ని బ్యాగుల కొరత లేకుండా చూడాలన్నారు. ఇటీవల అకాల వర్షాల మూలంగా జిల్లాలో అనేక గ్రామాలలో వేలాది ఎకరాలలో వరి పంట పూర్తిగా దెబ్బతిన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. వరి పంటకు ప్రభుత్వం ఎకరాకు 20వేల చొప్పున నష్టపరిహారం చెల్లించి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. వరి పంటకు మద్దతు ధర కల్పించి రైతాంగాన్ని ఆదుకోవాలని అన్నారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఆ పార్టీం మాజీ కేంద్ర కమిటీ సభ్యులు సునీత్ చోప్రా కు పార్టీ జిల్లా కమిటీ పక్షాన సంతాపం తెలియజేశారు. ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దిరావత్ రవి నాయక్, మట్టి పెళ్లి సైదులు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, కోట గోపి పార్టీ జిల్లా కమిటీ సభ్యులు, మండల కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

ఎండీఆర్ హై స్కూల్‌లో విద్యార్థులకు మెడికల్ క్యాంపు



హుజూర్‌నగర్:పట్టణంలోని ఎండీఆర్ హైస్కూల్లో బుధవారం పాఠశాలలో చదివే విద్యార్థులో ఆరోగ్యంగా ఉండాలనే దృష్టితో డాక్టర్ రాకేష్ డీసీహెచ్ ఎఫ్ఎండీ తెలంగాణ హాస్పిటల్ వారిచే మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేసినట్లు పాఠశాల కరస్పాండెంట్, చైర్మెన్ మేరెడ్డి దామోదర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు విలువలతో కూడిన విద్యతోపాటు ఆరోగ్యం కూడా అంతే అవసరమని భావించి విద్యార్థులు పరిపూర్ణమైన ఆరోగ్యంగా ఉండాలనే భావనతో ఈ మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రిన్సిపల్ నలబోలు భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు సంపూర్ణమైన ఆరోగ్యంతో ఉన్నట్లయితేనే బోధించే విద్యను సక్రమంగా అర్థం చేసుకొని విజ్ఞానాన్ని పెంపొందించుకుంటారన్నారు. డాక్టర్ రాకేష్ కుమార్ మాట్లాడుతూ పాఠశాలల్లో ఇటువంటి క్యాంపులు నిర్వహించడం వల్ల విద్యార్థులకు వచ్చే జబ్బులను ప్రాథమిక స్థాయిలోనే గుర్తించి నయం చేయవచ్చున్నారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏవో నర్సిరెడ్డి, రణబోతు వెంకటరెడ్డి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అభివృద్ధి శూన్యం

•**మంత్రి జగదీశ్‌రెడ్డి**

నవతెలంగాణ-నాగారం

బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అభివృద్ధి శూన్యమని విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి అన్నారు. బుధవారం నాగారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశ ప్రధాని సొంత రాష్ట్రమైన గుజరాత్‌లో 600 రూపాయల ఆసరా పెన్షన్ కేసీఆర్ ప్రభుత్వం 2000 రూపాయల ఆసరా పెన్షన్ ఇస్తున్న ఘనత సీఎం కేసీఆర్ కే దక్కుతుందన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఉచిత విద్యుత్ ఊసే లేదన్నారు ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డాక తెలంగాణ దేశానికి దిక్సూచి లాగా ఉందని పేర్కొన్నారు. మహారాష్ట్ర ప్రజలు మహారాష్ట్రలో బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల్లో పోటీ చేయాలని అంటున్నారని తెలిపారు. ప్రజలందరూ ఎల్లప్పుడు సీఎం కేసీఆర్ వెంట నడవాలని సూచించారు. అంతకుముందు నాగారం మండల ప్రజలు ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథులుగా వస్తున్న మంత్రి జగదీశ్ రెడ్డి శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్‌ను బతుకమ్మ, బోనాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మెన్ గుజ్జ దీపిక యుగంధర్, తిరుమలగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ కొమ్మినేని స్రవంతి సతీష్, వైస్ చైర్మన్ యరాల రామ్‌రెడ్డి, ఎంపీపీ కూరము మనీ వెంకన్న, వైస్ ఎంపీపీ గుంతకండ్ల మణిమాల, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, బీఆర్ఎస్ పార్టీ నాయకులు గుండ గాని అంబయ్య వడ్డే పరశురాములు, పొదిల రమేష్, కుంభం కరుణాకర్, వేల్పుల సాలయ్య, కేశగాని అంజయ్య, ఈదుల కిరణ్, దోమల బాలమల్లు, తరాల ఆంజనేయులు, యారాల నరసింహారెడ్డి, పేరాల యాదగిరి, చిరంజీవి, చిల్లర చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.

ఇన్‌చార్జి సర్పంచ్‌గా జెట్టి లచ్చిరెడ్డి

నవతెలంగాణ-కోదాడరూరల్



మండల పరిధిలోని అడ్లూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల మేరకు ఉపసర్పంచ్ లచ్చిరెడ్డిని ఇన్‌చార్జి సర్పంచ్‌గా బుధవారం గ్రామస్తుల సమక్షంలో బాధ్యతలు స్వీకరించారు. గ్రామ సర్పంచ్‌గా ఉన్న అంబడిపుడి స్వరాజ్యం అనారోగ్యంతో మార్చి 25 వ తేదీన మృతి చెందారు. అనంతరం జెట్టి లచ్చిరెడ్డిని వార్డు మెంబర్లు గ్రామస్తులు ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్, ఎంపీపీ చింతా కవిత రాధారెడ్డి అండదండలతో గ్రామ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు పింగళి నాగమణి శ్రీనివాస్ రెడ్డి, వీర కుమారి సైదిరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ వీరారెడ్డి, పెదకూరకొండలో పింగళి వెంకటేశ్వర్ రెడ్డి, జెట్టి వెంకటేశ్వర రెడ్డి, కృష్ణారెడ్డి, పుల్లారెడ్డి, ఉసిరికాయల కొండలు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో కమ్యూనిస్టుల పాత్ర మరువలేనిది

నవతెలంగాణ-హుజూర్‌నగర్



రాష్ట్రంలోనూ, కేంద్రంలోనూ బడుగు బలహీన వర్గాల, కార్మికుల, పేదల సమస్యల పరిష్కారంలో కమ్యూనిస్టుల పాత్ర మరువలేనిదని సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం సీపీఐ ప్రజా చైతన్య యాత్ర పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఐ జాతీయ కమిటీ మేరకు ఈనెల 14 నుండి ప్రజా చైతన్య యాత్ర ప్రారంభించనున్నట్లు తెలిపారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటూ పెట్టుబడిదారులకు అనుకూలంగా వ్యవహరిస్తూ బడుగు బలహీన వర్గాలకు కార్మికులకు అన్యాయం చేస్తుందని విమర్శించారు. తరుగు లేవి విషయంలో ప్రామాణికాలు పాటించాలన్నారు ధాన్యం కొనుగోలు కేంద్రాలను పెంచాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎల్లావుల రాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీను, సీపీఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు జడ శ్రీనివాస్, మామిడి వెంకయ్య, జక్కుల రమేష్, ఇందిరాల వెంకన్న, చిన్నగాని సైదులు, జడ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి



•**సర్పంచ్ అబ్బగాని పద్మ సత్యనారాయణ గౌడ్**

నవతెలంగాణ -తుంగతుర్తి

విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వెంపటి సర్పంచ్ అబ్బగాని పద్మ సత్యనారాయణ గౌడ్ అన్నారు. మంగళవారం రాత్రి వెంపటి ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమంలో భాగంగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థుల చేత సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు,పాటలు నాటికలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే మంచి విద్య అందుతుందని, ఇలాంటి వినూత్న కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు పాఠశాల పట్ల మక్కువ ఏర్పడుతుందన్నారు. అనంతరం దాతల సహకారంతో విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మెన్ పుల్లూరి అంబేద్కర్ ,గ్రామ ఉపసర్పంచ్ భాషబోయిన వెంకన్న, ఉపాధ్యాయులు భీమనపల్లి శ్రీనివాస్, పాలకుర్తి ఎల్లయ్య, పాలకూరి జ్యోతి, మల్లెపాక రవీందర్, గుండ్ల ఆంజనేయులు, రమాదేవి, మంజుల, స్వాతి ,పాల్గొన్నారు.

డబుల్ బెడ్ రూం ఇండ్ల కోసం లబ్దిదారుల ఎదురు చూపు



•**ఈ ఏడాదైనా మోక్షం కలిగేనా ?**

నవతెలంగాణ -చివ్వేంల

రాష్ట్ర ప్రభుత్వ పథకాలలో డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. కానీ ఇది క్షేత్రస్థాయిలో ఆశించిన ఫలితాలు సాధించకపోగా అభాసుపాలు అయింది. అవేండ్లు గడుస్తున్న ఆశించిన మేర లబ్దిదారులకి ఇండ్ల కేటాయింపు జరగకపోవడంతో ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. మండలానికి ఒకటి,రెండు గ్రామాల్లో డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. కొన్ని చోట్ల నిర్మాణం పూర్తయిన లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ అధికారులకు తలనొప్పిగా మారింది. ఇండ్ల నిర్మాణం పూర్తయి నెలలు గడుస్తున్నా లబ్దిదారుల ఎంపిక పూర్తి కాలేదు.డబుల్ బెడ్ రూం ఇండ్ల కోసం దరఖాస్తులు చేసుకొని నెలలు గడుస్తున్నా లబ్ధిదారుల ఎంపిక జరగక పోవడంపై ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు.

ఈ ఏడాది కేటాయింపు జరిగేనా!

చివ్వేంల మండలం మోదిన్ పురం గ్రామంలో 50 డబుల్ బెడ్ రూం ఇళ్లను రాష్ట్ర ప్రభుత్వం నిర్మించింది. వీటి నిర్మాణం పూర్తయి నెలలు గడుస్తున్నా ఇంకా కేటాయింపు జరగలేదు. ప్రభుత్వం గ్రామస్తుల నుంచి దరఖాస్తులు స్వీకరించడం కోసం గత ఏడాది చివరి నెలలో దరఖాస్తులు చేసుకోవడానికి అవకాశం యిచ్చింది. గ్రామస్తులు దరఖాస్తులు చేసుకొని సుమారు మూడు,నాలుగు నెలలు గడుస్తున్న లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తి కాలేదు.ఈ ఏడాది అయినా ప్రభుత్వం ఇల్లు కేటాయిస్తుందో లేదోనని గ్రామస్తులు ఆశతో **ఎదురుచూస్తున్నారు...**

ఆశించిన మేరకు డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణం జరగక పోవడంతో ప్రభుత్వం ప్రజల్లో ఉన్న అసంతృప్తిని తగ్గించేందుకు కొత్త ఆలోచన చేసినట్లు పలువురు రాజకీయ నాయకులు ఆరోపిస్తున్నారు. మండలంలో మొత్తం 31 గ్రామపంచాయతీలు ఉండగా తిరుమలగిరి గ్రామంలో డబుల్ బెడ్ రూం ఇండ్లు పంపిణీ చేశారు.. మోదిన్ పురం గ్రామంలో డబల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం పూర్తి అయ్యి పంపిణీకి సిద్ధంగా ఉన్నాయి .మిగతా 29 గ్రామాల ప్రజల నుంచి అసంతృప్తి తలెత్తే అకాశం ఉన్నట్లు అధికార పార్టీ నేతలు భావిస్తున్నారు. ఇలా రాష్ట్రవ్యాప్తంగా సమస్య తలెత్తుతుందని భావించిన ప్రభుత్వ పెద్దలు స్థలం ఉన్నవారికి మూడు లక్షలు ఇంటి నిర్మాణం కోసం మంజూరు చేస్తామని ప్రకటించి ప్రజల్లో ఉన్న అసంతృప్తిని చల్లార్చేందుకు ప్రయత్నం చేస్తున్నారు. సంక్రాంతి కాగా నే ఈ పథకాన్ని అమలులోకి తెస్తామని రాష్ట్ర మంత్రులు ప్రకటించిన ప్పటికీ ఇప్పటి వరకు ఈ పథకం అమలులోకి రాకపోవడం స్థానికంగా ఉండే నేతలకు తలనొప్పిగా మారిందని అభిప్రాయాలు వ్యక్తం అవు తున్నాయి.



జాప్యం చెయ్యకుండా డబల్ బెడ్ రూం ఇండ్లు పంపిణీ చేయాలి... కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ధారావత్ వీరన్న నాయక్...

ప్రభుత్వం మోదిన్ పురం గ్రామంలో నిర్మించిన డబల్ బెడ్ రూం ఇండ్లను కాలయాపన చేయకుండా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి లబ్దిదారులను వెంటనే ఎంపిక చేయాలి. పారదర్శకంగా ఎలాంటి అవకతవకలు జరగకుండా స్థానిక శాసనసభ్యులు, రాష్ట్ర మంత్రి జగదీశ్ రెడ్డి నిజమైన లబ్దిదారులకు డబల్ బెడ్ రూం ఇళ్లను పంపిణీ చేయాలి.



ఖాళీ స్థలం ఉన్నవారికి ఇంటి నిర్మాణం కోసం మూడు లక్షల రూపాయల పథకాన్ని వెంటనే అమలు చేయాలి... చైతన్య యువజన మండలి అధ్యక్షులు బాషిపంగు సునీల్

ఖాళీ స్థలం ఉన్నవారికి ఇంటి నిర్మాణం కోసం మూడు లక్షలు మంజూరుచేయాలని అధికారికంగా మార్గదర్శకాలు జారీ చేయాలి.

'ప్రజాస్వామ్య ప్రభుత్వం కాదు'

• **లీకేజీల ప్రభుత్వం**


• **ఆవాజ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ జహంగీర్**



నవతెలంగాణ-సూర్యాపేట

తెలంగాణ ప్రభుత్వం ప్రజాస్వామ్య ప్రభుత్వం కాదని , ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ ప్రజల ఆత్మగౌరవాన్ని, విద్యార్థుల, నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న ప్రభుత్వమని ఆవాజ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ జహంగీర్ అన్నారు.బుధవారం స్థానిక సంఘ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం లీకేజీల పేరుతో లక్షలాది మంది విద్యార్థుల,నిరుద్యోగుల కడుపు కొడుతున్నదని విమర్శించారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు సయ్యద్ షాకీర్, ఉపాధ్యక్షులు నజీర్ ఖాన్ , సయ్యద్ లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్లను ప్రారంభించి పరిశీలిస్తున్న మున్సిపల్ వైస్ చైర్మెన్





తిరుమలగిరి:మున్సిపల్ కేంద్రంలోని 14వ వార్డు నందు చౌరస్తాకు దగ్గరగా ఉన్న చీపిరి కట్టల సందులో బుధవారం మున్సిపల్ వైస్ చైర్మెన్ సంకేపల్లి రఘునందన్ రెడ్డి ప్రారంభించి పరిశీలించారు. అదేవిధంగా మున్సిపాలిటీ కేంద్రం లో నూతనంగా ఏర్పాటు చేసిన అన్నపూర్ణ మెస్ హోటల్ ను ప్రారంభం చేసిన బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సంకెపల్లి రఘునందన్ రెడ్డి ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ మండల నాయకులు దుపటి రవీందర్, 14 వార్డు ఇంచార్జి మహేశ్వరం సందీప్ జైరామ్ నేత, వార్డు నాయకులు ఓర్సు అంజయ్య, మల్లయ్య , హెూటల్ యజమాని సోమేష్, చింతకింది మురళి, వీరభద్రం పాల్గొన్నారు.

ముదిరాజు నాయకులకు ఘన సన్మానం



నవతెలంగాణ -ఆలేరురూరల్ .

మండలంలోని కొలనుపాక ముదిరాజు సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ , రాష్ట్ర శాసన మండలి డిప్యూటీ చైర్మెన్ బండ ప్రకాష్, మాజీ మంత్రి హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ నీ బుధవారం వేర్వేరుగా వారి నివాసాలలో మర్యాదపూర్వకంగా కలిసి గజమాల వేసి ఘనంగా సన్మానించారు . ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు బెదరబోయిన శంకరయ్య, సిద్ధి రాములు ,గుర్రాల బాలకృష్ణ, తోడేటి నరేందర్ ,గుర్రాల బాలరాజు, మాటూరి నర్సింలు, గడ్డం సిద్ధులు ,వెంకటేష్ ,మహేందర్, మహేష్, వెంకటేష్ ,మునిరాజు, కనకరాజు తదితరులు పాల్గొన్నారు..

మున్సిపల్ చైర్మెన్ శంకరయ్యకు పరామర్శ



నవతెలంగాణ- ఆలేరుటౌన్

మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్య అనారోగ్యంతో బాధపడుతుండగా బుధవారం పట్టణకేంద్రంలోని పిర్జాది గూడలోని ఆయన నివాసంలో పారిశుధ్య కార్మికులు , సిబ్బంది కలిసి పరామర్శించారు. పరామర్శించిన వారిలో సూపర్వైజర్ ఎలుగల శివ, పారిశుధ్య సిబ్బంది వెంకటయ్య, కరుణాకర్, మల్లేశం, లక్ష్మి, వెంకటమ్మ, తిరుపతమ్మ, మల్లమ్మ పాల్గొన్నారు.

అణగారిన వర్గాల గొంతుక డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్

నవతెలంగాణ - భువనగిరి

స్వేచ్ఛ స్వాతంత్రం కోసం సమరం సాగించిన వీరుడు అంటరానితనంపై అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు బాబు జగ్జీవన్ రామ్ మని వారి ఆశయ సాధన కోసం అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా ముందుకు సాగాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ, కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా అధ్యక్షులు అన్నంపట్ల కృష్ణ పిలుపునిచ్చారు. బుధవారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో బాబు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి సందర్భంగా పట్టణంలోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. 1908 ఏప్రిల్ 5న బీహార్ రాష్ట్రం భోజ్ పూర్ జిల్లా చంద్వా



చౌటుప్పల్

గ్రామంలో నిరుపేద దళిత కుటుంబంలో జన్మించిన బాబు జగ్జీవన్ రామ్ ఒకవైపు దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడుతూనే, మరోవైపు సామాజిక న్యాయం కోసం పోరాడి వివక్షను జయించిన సామాజిక విప్లవ యోధుడు అని అన్నారు. 1922 లో ఆరా పట్టణంలోని స్కూల్లో చదువుతున్నప్పుడు కుండలో నీరు తాగడానికి వెళ్తే ఆధిపత్య కులాల విద్యార్థులు అడ్డుకుని దళితులకు పాఠశాలలో ప్రత్యేక మంచినీటి కుండలు ఏర్పాటు చేయడానికి సహించలేక కుండలన్నింటినీ పగలగొట్టి నిరసన తెలియజేశారని అన్నారు. ఆయన చేసిన కృషికి గుర్తుగా ఆయన జన్మదినాన్ని భారత ప్రభుత్వం "సమతా దివస్" గా పరిగణించడం జరిగిందన్నారు. దళితుల హక్కులను రాజ్యాంగంలో అంబేద్కర్ పొందుపరిస్తే వాటిని చట్ట రూపంలో అమలు చేయడానికి జగ్జీవన్ రామ్ చేసిన కృషి ఎప్పటికీ మరిచిపోలేని నాటిస్ఫూర్తిని కొనసాగిస్తూ రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైఉందన్నారు.

వేడుకల్లో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి

బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎనలేని కృషి చేసిన మహనీయునీయుడు బాబు జగ్జీవన్ రామ్ అని భువనగిరి ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి కొనియాడారు. బుధవారం భువనగిరి పట్టణ కేంద్రంలో ప్రిన్స్ చౌరస్తా వద్ద బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి వేడుకల్లో పాల్గొని జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.కులరహిత సమాజం, బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కోసం జీవితాన్ని త్యాగంచేసిన గొప్ప నాయకుడు డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ అని కొనియాడారు. మాజీ ఎమ్మెల్యే కొడుదుల నగేష్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రావ్ ఆశయం కోసం యువత కృషి చేయాలన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ ఆంజనేయులు, నాయకులు బట్టు రామచంద్రయ్య పాల్గొన్నారు.

బాబు జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా జిల్లా గ్రంథాలయ చైర్మెన్ జడల అమరేందర్ గౌడ్ ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. బుధవారం జిల్లాగ్రంథాలయంలో నిర్వహించిన కా ర్యక్రమంలో జడల యశీల్ గౌడ్, విద్యార్థులు, స్టాఫ్ పాల్గొన్నారు.

భువనగిరిరూరల్ : బాబుజగ్జీవన్ రామ్ 116 వ జయంతి సందర్భంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆయన చిత్రపటానికి ఇన్‌చార్జి రెవెన్యూ అధికారులు భూపాల్ రెడ్డి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి నాగేశ్వర చారి, సూపర్డెంట్ గిరిధర్, జిల్లా సిబ్బంది పాల్గొన్నారు.

బాబు జగ్జీవన్ రామ్ 196వ జయంతి వేడుకలను మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.



భువనగిరి

ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నారాల నిర్మల వెంకటస్వామి యాదవ్, వైస్ ఎంపీపీ ఏనుగు సంజీవరెడ్డి, ఎంపీటీసీలు రాంపల్లి కృష్ణ, రాసాల మల్లేష్ యాదవ్, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ కంచి మల్లయ్య, భువనగిరి ఎంపీడీవో గుత్తా నరేందర్ రెడ్డి, ఎంపీఓ ఎం అనురాధ దేవి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రాజాపేట :స్వాతంత్ర సమరయోధుడు, భారతదేశ మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను బుధవారం మహనీయుల ఉత్సవ కమిటీ సెక్రెటరీ జనరల్ ఇంజ మహేష్ ఆధ్వర్యంలో మహనీయుని చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఇంజ మహేష్, బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్, ఎన్ఆర్ఎన్ ఫౌండర్ ఎర్ర గోకుల నాగార్జున ,జ్ఞాన ప్రచార సభ వ్యవస్థాపక సభ్యులు మోత్కుపల్లి నవీన్ కుమార్, దళిత సంఘం నాయకులు కొమ్ము వేణు, అమర్ నాథ్, ఎర్ర గోకుల రాజు,



ఆలేరుటౌన్

కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

మోటకొండూర్ -బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా బుధవారం స్థానిక బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.ఈకార్యక్రమంలో ఆలేరు మార్కెట్ డైరెక్టర్ అనంతల జంగారెడ్డి పిఏసిఎస్ డైరెక్టర్ బొబ్బిలి యాదిరెడ్డి,మోటకొండూర్ ఉప సర్పంచ్ బుగ్గ భాగ్యలక్ష్మి భాస్కర్,12వ వార్డ్ మెంబర్ మోకాళ్ల కవిత అనంత రెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ గంధమల్ల మధు, టౌన్ యూత్ అధ్యక్షులు బొట్ల మహేష్,మండల నాయకులు మల్గ వెంకటేష్,జివిలికపల్లి వెంకటేష్, రేగు చంద్రయ్య,బొట్ల కృష్ణ, కొల్లూరి నరేష్,బొట్ల రమేష్,బొట్ల నవీన్, కొల్లూరి రాజు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

దేశ మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను బుధవారం పారుపల్లి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్, జ్ఞాన ప్రచార సభ సభ్యులు మోత్కుపల్లి నవీన్ కుమార్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

యాదగిరిగుట్ట రూరల్ : బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా యాదగిరిగుట్ట పట్టణంలో ఆయన విగ్రహానికి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ,కాంగ్రెస్ ఆలేరు నియోజకవర్గ ఇన్‌చార్జి బీర్ల అయిలయ్య పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : ఆలేరు మండలం శర్బనాపురం గ్రామంలో గ్రామపంచాయతీ ముందు ఉప సర్పంచ్ గడ్డమీద నరేష్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యవర్గ సభ్యులు సుదగాని సత్య రాజయ్య ,వార్డు సభ్యులు నరేందర్ ,విజయ్, నాయకులు రాజు, శ్రీశైలం ,నర్సింలు, లింగయ్య ,తదితరులు పాల్గొన్నారు.

మండలంలోని కొలనుపాక గ్రామంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంగుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్



జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆరుట్ల లక్ష్మీ ప్రసాద్ రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షుడు జంగా



రాజాపేట

స్వామి, మాజీ ఎంపిటిసి మామిడాల అంజయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నర్సింలు, విద్యా కమిటీ చైర్మెన్ రాజబోయిన కొండల్ ,వార్డు సభ్యులు కమల, రమా ,పద్మావతి ,నాయకులు రమేష్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీఓ సలీం ,సూపరింటెండెంట్ వెంకటరమణ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాహుల్ ,ఫీల్డ్ అసిస్టెంట్ నరేందర్, శ్రీకాంత్, మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

చౌటుప్పల్ : చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో బుధవారం సీపీఐ(ఎం) మున్సిపల్‌కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ బాబుజగ్జీవన్‌రామ్ 116వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం పార్టీ మున్సిపల్ కార్యదర్శి బండారు నర్సింహా మాట్లాడారు. సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమం కోసం అలుపెరగని కృషిచేసిన సంఘ సంస్కర్త, స్వాతంత్ర్య సమరయోధులు బాబుజగ్జీవన్‌రామ్ అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ బత్తుల శ్రీశైలం, సీపీఐ(ఎం) మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ గోపగోని లక్ష్మణ్, నాయకులు దండ అరుణ్‌కుమార్, ఎర్ర ఊషయ్య, బత్తుల దాసు, సప్పిడి శ్రీనివాస్‌రెడ్డి, చీకూరి ఈదయ్య, రాజు, మహేశ్ పాల్గొన్నారు.

ఆలేరుటౌన్ : ఆలేరు నియోజకవర్గ కేంద్రం లోని గెస్ట్ హౌస్ లో మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ గౌడ్ అధ్వర్యం లో, మాల మహానాడు ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద , సాయి గూడెంలో చిత్రపటానికి పూలమాలలు వేసి నిర్వహించారు. ఈ కార్యాక్రమం లో జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ ఆడెపు బాలస్వామి , ఆర్టిఏ మెంబర్ పంతం కృష్ణ , కో .ఆప్షన్ మెంబర్ సీస రాజేష్ , పట్టణ సెక్రెటరీ జెనరల్ కుందే సంపత్ , ఉపాధ్యక్షులు పాశికంటి శ్రీనివాస్ , డా. వెంకటయ్య ,ప్రధాన కార్యదర్శులు సరాబు సంతోష్ ,పత్తి వెంకటేష్ , ఆర్గనైసింగ్ సెక్రెటరీ కూతాటి అంజన్ కుమార్ , కార్యదర్శి కందాల వెంకట రమణ , అధికార ప్రతినిధి ముదిగొండ శ్రీకాంత్ ,బీసీ సెల్ అధ్యక్షుడు జూకంటి ఉప్పలయ్య , తదితరులు పాల్గొన్నారు.

వలిగొండరూరల్ : భారత మాజీ ఉప ప్రధాని అయిన బాబు జగ్జీవన్ రామ్ జయంతి వలిగొండ మండలం లోని కేర్చిపల్లి గ్రామంలో ఘనంగానిర్వహించారు..గ్రామ సర్పంచ్ మద్దెల మంజుల నాగరాజు , ఉపసర్పంచ్ ఎమ్మె వెంకటేష్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు,గ్రామ పంచాయతీ సెక్రెటరీ స్వప్న , కో ఆప్షన్ నెంబర్ బర్మా జంగయ్య, బీఆర్ ఎస్ నాయకులు, ఆశావర్కర్స్, తదితరులు పాల్గొన్నారు.

మజ్దూర్ కిసాన్ సంఘర్ష్ ర్యాలీలో రైతు సంఘం, సీఐటీయూ నాయకులు

నవతెలంగాణ రామన్నపేట

మోడీ ప్రభుత్వం అవలంభించే రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ డిల్లీలో చేపట్టిన మస్దూర్ కిసాన్ సంఘర్ష్ ర్యాలీలో, మహాధర్నాలో రైతు సంఘం, సిఐటీయు నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రైతులకు గిట్టు బాటు ధరకు పార్లమెంటులో చట్టం చేసి స్వామినాథన్ కమీషన్ సిఫారసులు అమలు చేయాలన్నారు. విద్యుత్ సంస్కరణ చట్టాన్ని ఉపసంహరించుకొని రైతాంగ సంక్షేమానికి పాటుపడాలన్నారు. బిజేపి అవలంబించే రైతు, కార్మిక విధానాలతో దేశం తిరోగమన దిశగా పయనిస్తుందని ఆయన ఆరోపించారు. లేబర్ చట్టాలు మార్చుతూ సంఘటిత శక్తిని నిర్వీర్యం చేస్తూందని విమర్శించారు. ఉపాది చట్టానికి నిధులు కేటాయించకుండా చట్టాన్ని నీరుగారుస్తుందన్నారు. బిజేపి నిరంకుశ విధానంపై దేశ వ్యాప్తంగా లక్ష మంది డిల్లీలో జరిగిన సంఘర్ష్ ర్యాలీలో పాల్గొన్నామన్నారు. ఢిల్లీ ర్యాలీలో సిఐటియు మండల కన్వీనర్ గొరిగె సోములు, బల్గూరి అంజయ్య, నకిరెకంటి రాము, వంగాల మారయ్య, గాదె కృష్ణ,బందేల భిక్షం, గొరిగె ఆదిమల్లయ్య, వెంకట్ రెడ్డి, కూనూరు వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీ కార్యక్రమంలో పోచంపల్లి నాయకులు

భూదాన్ పోచంపల్లి : ఢిల్లీ కార్యక్రమంలో బుధవారం న్యూఢిల్లీలో జరిగిన కిసాన్ మజ్దూర్ సంఘర్ష ర్యాలీలో భూదాన్‌పోచంపల్లి నుండి రైతు సంఘం సిఐటియు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో చలో ఢిల్లీ కార్యక్రమానికి వెళ్లారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల మండల కార్యదర్శులు రామచంద్రారెడ్డి ప్రసాదం విష్ణు మాట్లాడుతూ కేంద్ర బీ.ఊసీ ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా సంక్షేమం వదిలి బడా పెట్టుబడిదారుల ఇవ్వడం కోసమే రైతు చట్టాలను వ్యతిరేకంగా తీసుకొచ్చిందని చట్టాలను రద్దు చేయాలని ఢిల్లీలో ఏడాది పాటు రైతులు పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించినప్పటికీ ప్రభుత్వం రైతు చట్టాలను రద్దు చేస్తామని ప్రకటించింది తప్ప చట్టాలను రద్దు చేయలేన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు. మంచాల మధు. నెలకంటి జంగయ్య, అంజి,వసంత,కవిత, రుక్మిణీ,సతయ్యా, వెంకటేష్, వెంకటేష్,నరేష్ పాల్గొన్నారు.



భూదాన్‌పోచంపల్లి



రామన్నపేట

బీఆర్ఎస్ ప్రభుత్వంపై మోడీ, అమిత్‌షా కుట్ర

- విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్న బండి సంజయ్
- కేసీఆర్‌ను బలహీనుడిని చేయడానికే పేపర్ లిక్ డ్రామా
- డీసీసీబీచైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి



నవతెలంగాణ -యాదగిరిగుట్ట

ప్రజల ఆశీర్వాదంతో ఏర్పడిన బీఆర్ఎస్ ప్రభుత్వంపై మోడీ, అమిత్ షా కలిసి బండి సంజయ్ ద్వారా కుట్ర చేస్తున్నారని డీసీసీబీచైర్మెన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం యాదగిరిగుట్ట పట్టణంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. పేపర్ వరుస లీకేజీల ద్వారా ప్రభుత్వాన్ని కూల్చి, రాష్ట్రపతి పాలన తెచ్చే విధంగా బండి సంజయ్ ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.కేసీఆర్‌ను బలహీనుడిని చేయడానికి పేపర్ లీక్ డ్రామా అడుతున్నారన్నారు. బీజేపీ కార్యకర్త అయిన ప్రశాంత్ బాలుని ద్వారా పేపర్ తెప్పించుకొని వైరల్ చేయించింది బండి సంజయ్, ఇది ఒక బహిరంగ రహస్యం అని తెలిపారు. ఇది పేపర్ లీక్ కాదు ప్లాన్ ప్రకారం చేసిన కుట్ర, సాక్షాలతో యుక్తంగా దొంగలు దొరికిపోయారని, ఎంతోమంది పిల్లల జీవితాలతో ఆడుకుంటున్నారని పిల్లల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని, ఇలా వరుస లీకేజీలతో ప్రభుత్వాన్ని అస్థిరపరిచే కుట్ర బీజేపీ నాయకులు చేస్తున్నారన్నారు. ఇలా వరుసలు లీకేజీలకు పాల్పడుతున్న వారితో సంబంధాలు కలిగి ఉన్న బండి సంజయ్ లోక్ సభ సభ్యత్వాన్ని వెంటనే రద్దుచేయలన్నారు. రాష్ట్రంలో ఒక జాతీయ పార్టీకి నాయకత్వం వహిస్తున్న బండి సంజయ్ పేపర్ లీక్ అవగానే పోలీసులకు ఫిర్యాదు చేయాలి కానీ వైరల్ చేయడం ఏంటని ప్రశ్నించారు. ఇటువంటి వాళ్లకు బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కర్రే వెంకటయ్య ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు గడ్డమీద రవీందర్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్, సెక్రెటరీ జనరల్ నరహరి తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తల నుంచి బ్రహ్మాండమైన స్పందన

ఆత్మీయ సమ్మేళనాలకు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల, ప్రజల నుంచి బ్రహ్మాండమైన స్పందన లభించిందని డీసీసీబీచైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలు, అభిమానులు అందరూ కలిసి 10 గ్రామాలకు ఒక ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసి కలిసి భోజనం చేసి నిర్వహించాలని సీఎం కేసీఆర్ చెప్పారని దీనికి ప్రజల నుండి కార్యకర్తలు నుండి బ్రహ్మాండమైన స్పందన వస్తుందన్నారు. యాదగిరిగుట్టలో జరిగిన ర్యాలీలో 2000 మంది పైచిలుకు కార్యకర్తలు రెండు కిలోమీటర్ల పొడవునా నృత్యంతో ఆటపాటలతో యువత రైతులు మహిళలు పాల్గొని బ్రహ్మరథం పట్టారని తెలిపారు. నియోజకవర్గం లో మొత్తం 16 క్లస్టర్ ఆత్మీయ సమ్మేళనాలు జరపాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఇప్పటివరకు ఆరు క్లస్టర్ ఆత్మీయ సమ్మేళనాలు రఘునాథపురం (రాజపేట), మోటకొండూరు, సుద్దాల (గుండాల), ఆలేరు, కూరెళ్ళ (ఆత్మకూరు), యాదగిరిగుట్టలలో పూర్తయ్యాయన్నారు. మిగిలిన క్లస్టర్ ఆత్మీయ సమ్మేళనాల షెడ్యూల్ ను రద్దు చేశామన్నారు. తేదీలను త్వరలో ప్రకటిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు కర్రె వెంకటయ్య ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గడ్డమీద రవీందర్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్, సెక్రెటరీ జనరల్ నరహరి తదితరులు పాల్గొన్నారు.

బియ్యం పంపిణీ

నవతెలంగాణ- ఆలేరురూరల్

మండలంలోని ఇక్కుర్తి గ్రామంలో ఇటీవల మరణించిన నిలికొండ గణేష్ ,శివరాత్రి బక్కమ్మ కుటుంబాలకు బీర్ల ఫౌండేషన్ చైర్మెన్ బీర్ల ఐలయ్య బుధవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఒక్కొక్క కుటుంబానికి 50 కిలోల బియ్యం పంపిణీచేశారు. .ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు ఝాన్సీ ,గ్రామ శాఖ అధ్యక్షుడు చీర బోయిన మల్లయ్య ,కందుల సాయి మల్లయ్య, యేసయ్య, రాజు, చిరంజీవి ,నాగేష్ ,నరసింహ చారి ,నాగభూషణం ,సత్యనారాయణ ,నర్సింలు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ -రాజాపేట

మండల కేంద్రానికి చెందిననేమిల విజయ్ కుమార్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు .కుటుంబానికి జైశ్రీరాం ఫౌండేషన్ తరుపున బుధవారం రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు గాండ్ల నర్సింగరావు, కుమ్మరి లక్ష్మణ్, కొన్నె విజయ్, చిగుళ్ల బీరప్ప, ఎక్కలదేవి శ్రీహరి, కుమ్మరి పుల్లయ్య, జడల శేఖర్, కోయ అమర్, దిడ్డి సత్యనారాయణ, గౌటే మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.



రాజ్యాంగాన్ని కాపాడాలి

నవతెలంగాణ -ఆలేరురూరల్

రాష్ట్రంలో రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని మండల ఎంపీపీ గంధ మల్ల అశోక్ అన్నారు. గురువారం మండలంలోని కొలను పాక గ్రామంలో అంబేద్కర్ భవనం ఎదుట నిర్వహించిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ భీమ్ యాత్ర యాదాద్రి భువనగిరి జిల్లాలో నిర్వహిస్తున్నామని అందుకు ప్రతి గ్రామం నుండి పలు సంఘాల నాయకులు ప్రజా సంఘాలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారుఈ కార్యక్రమంలో అధ్యక్షులు గంధమల చరణ్ ,నాయకులు మహేష్ ,చందు, గణేష్ ,ప్రకాష్, నవీన్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

నవతెలంగాణ -భువనగిరిరూరల్

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని హనుమాపురం గ్రామంలో మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... హనుమాపురం గ్రామానికి చెందిన జడల సత్యనారాయణ (38) ముదుగుల శ్రీనివాస్ (39) ఇద్దరు కలిసి మంగళవారం రాత్రి 10 గంటల సమయంలో తమ సొంత పనుల నిమిత్తం భువనగిరి వెళ్లి తిరిగి హనుమపురం వస్తుండగా మార్గమధ్యంలో పెట్రోల్ బంక్ వద్ద పెట్రోల్ పోసుకొని, హనుమపురం వైపు వెళుతుండగా జగదేవ పూర్ నుంచి భువనగిరికి వస్తున్న లారీ అతివేగంగా బైకును ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో జడల సత్యనారాయణ అక్కడికక్కడే మృతిచెందగా, మూడుగుల శ్రీనివాస్ కు చికిత్స నిమిత్తం భువనగిరి ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం హైదరాబాదుకు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. మృతుని బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుకున్నట్లు భువనగిరి రూరల్ ఎస్సై -2 సైదులు తెలిపారు.

సిరిపురంలో బొడ్రాయి వార్షికోత్సవం

నవతెలంగాణ -రామన్నపేట

మండలంలోని సిరిపురం గ్రామంలో బుధవారం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో బొడ్రాయి వార్షికోత్సవం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బొడ్రాయికి జలాభిషేకం చేసి ప్రత్యేక పూజ నిర్వహించారు. అనంతరం బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బడుగు రమేష్, వార్డు సభ్యులు గుంజే రాధ సైదులు, కునూరు ముత్తయ్య, సంగిసెట్టి శ్రావణి సత్యనారాయణ, పగుడాల శివ గణేష్, పోలేపాక పద్మ క్రిష్ణ, పున్న విజయలక్ష్మి వెంకటేశం, మాజీ సర్పంచ్ రాపోలు నిర్మల, మాజీ ఎంపీటీసీలు రాపోలు నర్సింహ, పున్న వెంకటేశం, మాజీ ఉపసర్పంచ్ పున్న వెంకటేశం, రాపోలు రమేష్, సాయిని శేఖర్ పాల్గొన్నారు.

రాంరెడ్డికి సన్మానం

నవతెలంగాణ -ఆలేరురూరల్

వైయస్సార్ తెలంగాణ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పిట్ట రాం రెడ్డిని ఆలేరు నియోజకవర్గం కోఆర్డినేటర్ గ్యార నరేష్ బుధవారం పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఆలేరు నియోజకవర్గ సమస్యలను వివరించారు .ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు కరకాల రమేష్ ,మండల యూత్ కార్యదర్శి కొంపల్లి సందీప్, గంధ మల్ల దిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

బండి సంజయ్‌ను బర్తరఫ్ చేయాలి

- ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి



నవతెలంగాణ - భువనగిరి

బండి సంజయ్‌ని బీజేపీ అధ్యక్ష స్థానం నుంచి తొలగించాలని, ఎంపీ పదవి నుంచి బర్తరఫ్ చేయాలని భువనగిరి ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని ఎమ్మె ల్యే క్యాంప్ ఆఫీస్‌లో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బండి సంజయ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కావాలని బదనాం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి దాన్ని రాజకీయం చేయాలనడం తప్పు పద్ధతి అని హితవు పలికారు. పది ప్రశ్నాపత్రం బండి సంజయ్ వాట్సప్ కి వెళ్ళిందని ఆరో పించారు. రుజువులు కూడా ఉన్నాయన్నారు. బీజేపీ కుట్ర పూరితంగా వ్యవహరిస్తుందని దుయ్యబట్టారు. బాధ్యత గల వ్యక్తులు అయితే పేపర్ బయటికి వస్తే పోలీసులకు సమాచారం అందించాలని హితవు పలికారు. ఈ సమావేశం లో మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, నాయకులు ఎడ్ల రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రశ్నా పత్రాల లీకేజీ బీజేపీ రాజకీయ కుట్ర

- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శి కసిరెడ్డి మణికంఠ రెడ్డి, పుట్ట లక్ష్మణ్



నవతెలంగాణ - భువనగిరి

తెలంగాణలో రాజకీయ ప్రయోజనాల కోసమే బీజేపీ చిల్లర రాజకీయాలు చేస్తోందని 10వ తరగతి ప్రశ్నాపత్రల లీకేజీ పై రాష్ట్ర ప్రభుత్వం సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని ఎంపీ బండి సంజయ్ కుట్ర కోణం పేపర్ లీకేజీ లో ఉందని వారిని విచారించాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు మణికంఠ రెడ్డి, పుట్ట లక్ష్మణ్ డిమాండ్ చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా మణికంఠ రెడ్డి, పుట్ట లక్ష్మణ్ మాట్లాడుతూ తమ రాజకీయ స్వప్రయోజనాల కోసం బీజేపీ నాయకులు విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్నారని అన్నారు. ప్రశాంతంగా ఉన్న తెలంగాణ సమాజం లో అలజడి సృష్టించడానికి కుల మతాల పేరుతో రాజకీయాలు చేస్తున్నారన్నారు. ప్రశ్నా పత్రాల లీకేజ్ లో బీజేపీ అనుబంధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, బీజేపీ కార్యకర్తల హస్తం వుందనే ఆరోపణలు వస్తున్నాయని, దీనిపై ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజ్ పదవ తరగతి ప్రశ్నా పత్రాలు బయటికి రావడం పై రాష్ట్ర ప్రభుత్వం హై కోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలన్నారు. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర యూనివర్సిటీల బాధ్యులు రెహమాన్, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్ష, కార్యదర్శి అభిలాష్ శాంతి కుమార్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అన్వర్, హరీష్ జిల్లా నాయకులు ప్రకాష్, శివ , రాము పాల్గొన్నారు.

బస్టాండ్‌లో చీకట్లు..ప్రయాణికుల ఇక్కట్లు

- ఆదాయం లక్షల్లో... ప్రయాణం ప్రమాదంలో



నవతెలంగాణ- రామన్నపేట

రామన్నపేట పట్టణ కేంద్రంలో ఉన్న బస్టాండు ప్రాంగణం చీకట్లతో అల్లుకొని ఉండడంతో ప్రయాణికులు ఇక్కట్లు పడక తప్పడం లేదు. రోజు బస్టాండ్ నుండి బస్సులు వందల ట్రిప్పులు కొడుతూ ప్రయాణికులను వారిని గమ్యస్థానాలకు చేరుస్తున్నాయి. ఈ బస్టాండ్ ప్రాంగణానికి రోజు వేలమంది ప్రయాణికులు వస్తూ, పోతూ ఉంటారు. బస్సు రాక కోసం బస్టాండులో ఎదురుచూస్తూ ఉంటారు. ఇక సౌకర్యాల గురించి చెప్పనక్కర్లేదు కానీ, చీకటి పడితే మాత్రం బస్టాండ్‌లె నిలబడాలన్న అందరికీ వణుకు పుట్టాల్సిందే.. బస్టాండ్‌లో సగం వరకు సిసి రోడ్డు, మరో సగము మట్టితో నిండి ఉంటుంది. ఒకే ఒక్క లైటు వెలుగుతుండగా అది కూడా బస్సులు వచ్చే వైపు మాత్రమే అది కూడా సీసీ రోడ్డు ఉన్న ప్రాంతంలో మాత్రమే ఆ లైట్ వెలుగుతుంది. మట్టి ఉన్న ప్రాంతంలో బస్సులో నిలబడే ప్లాట్ ఫామ్స్ ఉన్నాయి. అక్కడ ఒక్క లైట్ కూడా లేకపోవడంతోపాటు ప్రయాణికులు కూర్చొని ఎదురుచూసే బెంచ్‌ల వద్ద చిమ్మ చీకట్లు అలుముకుని ఉండడంతో ఇబ్బంది పడుతున్నారు. రామన్నపేట బస్టాండు ప్రాంగణం చుట్టూ సుమారు 40 వరకు షాపులు ఉన్నాయి. ఆ షాపుల ద్వారా నెలకు లక్షల్లో ఆదాయం ఆర్టీసీకి సమకూరుతున్న, ఆర్టీసీ అధికారులు ప్రయాణికుల సౌకర్యార్థం కనీస వసతులు కూడా కల్పించకపోవడం పట్ల పలు విమర్శలకు తావిస్తోంది. ఇప్పటికైనా అధికారులు ఆర్టీసీ బస్టాండ్‌లో సౌకర్యాలు మెరుగుపరచడానికి ప్రత్యేక దృష్టి పెట్టాలని, యుద్ధ ప్రాతిపదికన మెరుగైన సౌకర్యాలు కల్పించాలని, ఆర్టీసీ ప్రయాణం సురక్షితం, సుఖప్రదము అనే నినాదాన్ని నిజం చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.

బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



నవతెలంగాణ-హుజూర్‌నగర్

బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను యువజన సంఘం ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని టౌన్ హాలు నందు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ 11వ వార్డు కౌన్సిలర్ కస్తాల శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ మానవతావాది సంఘసంస్కర్త వ్యవసాయ రంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చిన గొప్ప వ్యక్తి బాబు జగ్జీవన్ ర్‌మ్ర అని కొనియాడారు. ఈ సందర్భంగా చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో కస్తాల దిల్, దగ్గుపాటి బాబురావు, కష్టాల సైదులు, ప్రవీణ్ కుమార్, గోపాల్ దాస్, కిరణ్, చింత నవీన్, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి:భారతదేశ మాజీ ఉప ప్రధాని,అణగారిన వర్గాల అభ్యున్నతికి నిరంతరం కృషి చేసిన మహనీయులు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు,మాజీ ఎంపీపీ తాటికొండ సీతయ్య అన్నారు. బుధవారం జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుండగాని కవిత రాములు గౌడ్, ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, మండల ప్రధాన కార్యదర్శి కటకం వెంకటేశ్వర్లు,దేవాలయ కమిటీ చైర్మన్ ముత్యాల వెంకన్న, పట్టణ అధ్యక్షులు గోపగాని శ్రీనివాస్, మున్నూరు కాపు సంఘం పట్టణ అధ్యక్షులు ఎల్లబోయిన బిక్షం,చెరుకు పరమేష్, తడకమల్ల రవికుమార్,పూసపెల్లి శ్రీనివాస్,జలంధర్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

సూర్యపేట రూరల్:జగ్జీవన్ స్ఫూర్తి తో కేసీఆర్ తెచ్చిన దళిత బంధు దేశానికే ఆదర్శం అని,విద్య తోనే జీవితానికి వెలుగు అని చాటి చెప్పిన నేత జగ్జీవన్ రామ్ అని ఎంపీపీ బీరవోలు రవీందర్ రెడ్డి అన్నారు.సూర్యాపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో దేశ మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ 116 వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బి శ్రీనివాసరావ్సు, ఎం పి ఓ పరమ్ కుశ రావు, కార్యాలయ సూపరింటెండెంట్ లక్ష్మి, సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్, ఉపాధి హామీ సిబ్బంది ఏపీఓ వెంకన్న, సీసీ రమేష్ కుమార్, లింగన్న ,నాగమణి, నాగలక్ష్మిమి, టెక్నికల్ అసిస్టెంట్ శీను నాగలక్ష్మి కార్యాలయ సిబ్బంది శీను ,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే జీవితానికి వెలుగు అని చాటిచెప్పిన నేత బాబు జగ్జీవన్ రామ్అని సోలిపేట గ్రామ సర్పంచ్ బీరువాలు శోభారాణి మండల పరిధిలోని సోలిపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం చలివేంద్రాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నర్ర సుగుణమ్మ, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్,వార్డు సభ్యులు గోగి రెడ్డి వెంకట్ రెడ్డి, బండి లక్ష్మమ్మ, కోఆప్షన్ సభ్యులు కందుల వెంకట్ రెడ్డి, సంఘం అధ్యక్షురాలు చింతమల చంద్రకళ, మేకల కళావతి ,అంగన్వాడీ టీచర్ సరోజ, టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మల్లికార్జున యాదవ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల : మండల కేంద్రంలో బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతిని కేవీపీఎస్ అధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షులు మర్రి. నాగేశ్వరావు మాట్లాడుతూ అట్టడుగు కుటుంబంలో దళిత కుటుంబంలో పుట్టి స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొని ,అనేక సామాజిక ఆర్థిక రాజకీయ ఉద్యమాల్లో పాల్గొని దళితో ద్ధారణకు, సామాజిక అణిచివేత దోపిడి దౌర్జన్యాలు ఎదుర్కొని సాంఘిక దురాచార నిర్మూలన కోసం జీవితాంతం పోరాటం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల కార్యదర్శి దొరేపల్లి. వెంకటేశ్వర్లు, టౌన్ అధ్యక్షులు గుర్రం ఏసు, కార్యదర్శి కొమ్ము బిక్షం, సిఐటియు నాయకులు నీలా. రామ్మూర్తి, బాలెన వెంకటేశ్వర్లు ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు ఎడవెల్లి చంద్రయ్య బీఎస్పీ నియోజకవర్గ కన్వీనర్ సుబ్బు గౌడ్ ఎడ్ల సైదులు, ఒగ్గు సైదులు, కోదాటి సైదులు తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : బాబు జగ్జీవన్‌రామ్ జయంతిని పురస్కరించుకొని బుధవారం మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ సంకేపల్లి రఘునందన్ రెడ్డి, కమిషనర్ దండు శ్రీనివాస్, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ నెమరుగొమ్ముల స్నేహలత జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు సరిత ప్రియలత అనసూయ మండల నాయకులు దూపటి రవీందర్, యాకూబ్ నాయక్, సందీప్ నేత తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేట కలెక్టరేట్ : భారత దేశ మాజీఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ స్ఫూర్తి తో సామాజిక న్యాయం కోసం పోరాడుదాం అని తెలంగాణ జనసమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూర్యాపేట నియోజక వర్గ ఇన్‌చార్జి ధర్మార్జున్ పిలుపునిచ్చారు.బుధవారం జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగాఆ పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో యువజన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు నార బోయిన కిరణ్ కుమార్ , లీగల్ సెల్ జిల్లా కన్వీనర్ కుంచం చంద్రం కాంత్ , జిల్లా ఉపాధ్యక్షుడు కంబాల పల్లి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు బంధన్ నాయక్,



యువజన సమితి నాయకులు చెవ్వ శ్రీను, యాకూబ్ రెడ్డి, మైనార్టీ సెల్ జిల్లా నాయకులు,ఖలీల్ పట్టణ నాయకులు దొన్వాన్ కృష్ణ, రవి తదతరులు పాల్గొన్నారు.

కోదాడరూరల్ : పట్టణంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి పలు ప్రభుత్వ కార్యాలయాలు ప్రధాన కూడళ్లలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుడు, సామాజిక ఉద్యమకారుడు, దేశ మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ 116వ జయంతి ని కోదాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోర్టు ఆవరణలో ఘనం గా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దేవబత్తిన నాగార్జున రావు, ప్రధాన కార్యదర్శి సాధు శరత్ బాబు తో పాటు పలువురు న్యాయవాదులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ చింతా కవిత రాదారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, ఎం ఈ ఎఫ్ ఆధ్వర్యంలో పట్టణంలోని చేపల మార్కెట్ వద్ద ఉన్న జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద నిర్వహించారు. టీఎస్ ఎంఆర్పిఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి చింతబాబు ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో బార్ అసోషియేషన్ సీనియర్ న్యాయవాదులు వేజెళ్ళ రంగారావు, ఎంపీడీవో విజయశ్రీ, సర్పంచ్ శెట్టి సురేష్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

మునగాల : బాబు జగ్జీవన్ రావ్ 116 వ జయంతి వేడుకలను బుధవారం మునగాల ము కుందాపురం గ్రామ పంచాయితీ కార్యా లయాల్లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాల సర్పంచ్ లు చింతకాయల ఉపేందర్ పందిరి క ళావతి జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కోదాడ నియోజ కవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు పందిరి నాగిరెడ్డి మునగాల ఉప సర్పంచ్ ఎల్ వెంకయ్య, వార్డు మెంబర్లు నర్రా శ్రీనివా స్ రెడ్డి, నర్రా శ్రీపాల్ రెడ్డి పాల్గొన్నారు.

పెన్ పహాడ్:దేశ మాజీ ఉపప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకమని ఎంపీపీ నెమ్మాది భిక్షం అన్నారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఎంపిడిఓ బాణాల శ్రీనివాస్, ఎపిఓ రవి, ఇంచార్జి ఎంపీఓ చెరుకుపల్లి జానయ్య, వల్యాద్ బేగం, ఉరుకోండ రాధాకృష్ణ, చక్రి, గంగారపు శ్రీను, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



దేవరకొండ:జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో ఆయన ఆశయ సాధనలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం దళిత బంధు పథకాన్ని అమలు చేసి సామాజిక ఆర్థిక రంగాల్లో దళితులు ఆత్మ గౌరవం అత్యున్నతంగా నిలిపేందుకు ప్రభుత్వం చిత్తశు ద్ధితో పనిచేస్తుందని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళు లర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అలంపల్లి నరసింహ, వైస్ చైర్మన్ మహమ్మద్ రహత్ అలీ, ఎంపీపీ నల్లగాసు జాను యాదవ్ , జెడ్పిటిసి మారుపాకుల అరుణ సురేష్‌గౌడ్ ,వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, రైతుబంధు అధ్యక్షులు సిరందాస్ కృష్ణయ్య, రాజనేని వెంకటేశ్వరరావు, వేముల రాజు, కౌన్సిలర్లు మహమ్మద్ రైస్, మూడవత్ జయప్రకాష్ నారాయణ ,ఒడిత్య దేవేందర్ నాయక్, పొన్నబోయిన సైదులు, బొడ్డుపల్లి కృష్ణ ,విష్ణువర్ధన్ రెడ్డి, చిత్రం ప్రదీప్ ,ఏసోబు ,పుట్ట మధు, అక్రమ్ యాదవ్, మల్లేష్ ,ఇలియాస్, విజయ్ ,తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జగ్జీవన్ రావు జయంతి వేడుకలు నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి అంకం చంద్రమౌళి, తాడిశెట్టి నరసింహ, లింగయ్య, నారాయణరెడ్డి, పాల్గొన్నారు. మండలంలోని మైనంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని కో ౹ర తండాలో ప్రభుత్వ గిరిజన గురుకుల బాలికల డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి గౌతమి రామసింగు, ఎన్‌ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి భవన లక్ష్మి, సునీత రాణి ,విజయలక్ష్మి, పాల్గొన్నారు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జయంతి వేడుకలు స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలిండియా సమతా సైనిక దళ్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, అంబేద్కర్ అవార్డు గ్రహీత బుర్రి వెంకన్న, జిల్లా అధ్యక్షులు మద్దిమడుగు బిక్షపతి, కార్యదర్శి వెంకటయ్య, గోపాల్ ,అనిల్ కుమార్, మల్లేష్ ,సాయికుమార్, శ్రీనివాస్ ,రాములు ,తదితరులు పాల్గొన్నారు. మర్రి చెట్టుతండా గ్రామపంచాయతీలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు .ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీను నాయక్, కార్యదర్శి కీర్తి, కిషన్ బావోజి ,జై లాల్, సక్రియ, తదితరులు పాల్గొన్నారు. దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఎన్‌విటీ ,శ్రీధర్ గౌడ్, కృష్ణ కిషోర్, పంతులాలు నాయక్, సురేష్ ,భాస్కర్ ,తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ : భారతదేశ మాజీ ఉప ప్రధానమంత్రి, స్వాతంత్ర సమరయోధుడు, దళిత వర్గాల అభివృద్ధి కోసం పాటుపడిన బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఉందని బంజారా ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మాలోతు దశరథ నాయక్, యాదవ సంఘం డివిజన్ ప్రధాన కార్యదర్శి చేగోండి మురళి యాదవ్, సామాజికవేత్త జ్వాల వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. జగ్జీవన్ రామ్ 116 జయంతిని పురస్కరించుకుని బుధవారం మిర్యాలగూడ పట్టణంలోని మాస్టర్ మైండ్ పాఠశాల, వై జంక్షన్, మహిముద్ టీ స్టాల్ వద్ద జరిగిన జయంతి ఉత్సవాల్లో వారు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సైదులు, పాపయ్య,నాగయ్య, రూప, సామాజిక తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాసరాజు జయరాజు, ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు ఇస్లావత్ సైదా నాయక్, శ్రీను, జిల్లా వెంకటేశ్వర్లు, గౌస్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

దళిత సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో

మిర్యాలగూడ పట్టణంలో రామచంద్రగూడెం వై జంక్షన్‌లో దళిత సంఘాల ఐక్య వేదిక మిర్యాలగూడ ఆధ్వర్యంలో బాబు జగ్జివన్ రాం 116 వ జయంతి సభ వస్కుల మట్టయ్య బీఎల్‌ఎఫ్ రాష్ట్ర నాయకులు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ముందుగా బాబు జగ్జీవన్ రాం విగ్రహానికి పూల దండలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు డబ్బికర్ మల్లేష్, బీఎస్పీ నాయకులు జే. రాజు సీపీఐ నాయకులు బంటు వెంకటేశ్వర్లు, మాల మహానాడు, ఎమ్మార్పీఎస్, కేవీపిఎస్,ఇతర సంఘాల నాయకులు కాంతయ్య తలకొప్పుల సైదులు, రెమిడాల పరుశురాములు శ్రీరాముల గౌడ్, తిరుమలగిరి అంజి పోలేగాని వెంకటేశ్వర్లు, డాక్టర్ మునీర్ జనయేత్రి పోతుగంటి కాశి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కొండల్ నాగార్జున మాలమహానాడు నాయకులు జ్యోతీ, శ్రీను, కిరణ్, సందీప్, హరీష్, జయరాజు పాల్గొన్నారు.



నకిరేకల్ :టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య, టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు చెరుకు సుధాకర్ ఆధ్వర్యంలో బుధవారం జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు యాస కరుణాకర్ రెడ్డి, రాచకొండ లింగయ్య, లింగాల వెంకటేశ్వర్లు, పన్నాల రాఘవరెడ్డి, సుంకర బోయిన నరసింహ, గుండా జలంధర్ రెడ్డి, బొంబాయి శ్రీను, కొండ అంజమ్మ, జ్యోతి పాల్గొన్నారు.

దైద రవీందర్ ఆధ్వర్యంలో...

జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను టీపీసీసీ రాష్ట్ర మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గాజుల సుకన్య శ్రీనివాస్ , దైవ స్వప్న , మాజీ సింగిల్ విండో చైర్మన్ గార్లపాటి రవీందర్ రెడ్డి , సీనియర్ కాంగ్రెస్ నాయకులు బొబ్బలి నరసింహారెడ్డి , సామాజిక కార్యకర్త వంటెపాక అంబేద్కర్ , నాయకులు ముద్దం విజయ్ , ఎం.డి యూసుఫ్ , అబ్దుల్ మజీద్ , దీకొండ ధనమ్మ , వంటెపాక సతీష్ పాల్గొన్నారు.

పీఆర్‌పీఎస్, టీడీపీ ఆధ్వర్యంలో...

పీఆర్‌పీఎస్, టీడీపీ ఆధ్వర్యంలో వేరువేరుగా జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పిఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు నూనె వెంకటస్వామి, టీడీపీ నియోజకవర్గ కోకన్వీనర్ యాతాకుల అంజయ్య మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు పాల్గొన్నారు.

మురుగు నీటి నుండి మోక్షం

- రూ.81 కోట్లతో నీటిశుద్ధి కేంద్రం
- మంత్రి జగదీశ్‌రెడ్డి చొరవతో పనులు వేగవంతం
- 90 శాతం పనులు పూర్తి
- త్వరలో ప్రారంభం





నవతెలంగాణ-సూర్యాపేట

పట్టణ ప్రజలు ఏండ్ల తరబడి ఎదుర్కొంటున్న మురుగునీటి సమస్యలకు 'నీటి శుద్ధి కేంద్రం' తో చెక్ పడనున్నది. జిల్లా కేంద్రంలో టీయూఎఫ్ఐడీసీ తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ నిధులు రూ 81కోట్లతో జమ్మిగడ్డ లోని పుల్లారెడ్డి చెరువు వద్ద చేపట్టిన నీటి శుద్ధి కేంద్రం పనులు ముమ్మ రంగా సాగుతున్నాయి. ఇప్పటికే 90 శాతం పనులు పూర్తి కాగా మిగిలిన పనులు త్వరలోనే పూర్తవుతాయని అధికారులు పేర్కొంటున్నారు.ప్రజారోగ్య సంస్థ పర్యవేక్షణలో కొనసాగుతున్న ఈ పనులు 2018 లో ప్రారంభం కాగా రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి కేటీఆర్, రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి ల చొరవతో నీటి శుద్ధి కేంద్రం పనులు వేగవంతంగా జరుగుతున్నాయి.ఈ పనులు పూర్తయితే పట్టణంలో ఉన్న ప్రధాన నాలాల గుండా వచ్చే వేస్టేజీ అంతా నేరుగా పైప్‌లైన్ల ద్వారా పుల్లా రెడ్డి చెరువులోకి పోకుండా ఈ శుద్ధీకరణ కేంద్రంలోకి మళ్లిస్తారు. తరువాత వచ్చే శుద్ధమైన నీటిని చెరువులోకి వదులు తారు. మిగిలిన వేస్టేజీని డంప్ యార్డుకు తరలిస్తారు.ఈ నీటి శుద్ధీకరణ పనులు నాలుగు భాగాలుగా కొనసాగుతున్న నేపథ్యంలో మున్సిపాల్టీ పరిధిలోని ఖమ్మం క్రాస్ రోడ్ నుంచి పుల్లా రెడ్డి చెరువులోకి ప్రధాన నాలా శుద్ధీక రణ, అభివృద్ధి పనులతో పాటు పట్టణంలోని అన్ని ప్రధాన వీధుల గుండా సుమారు 41కి.మీ మేరకు అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణాలు ఇప్పటికే పూర్తి చేశారు.ఈ నీటి శుద్ధి కేంద్రంలో నాలుగు భాగాలుగా రా వాటర్ సంప్, గ్రేట్ ఛాంబర్, ఎస్బీఆర్ ట్యాంక్, సీసీటీ ఛాంబర్లను ఏర్పాటు చేస్తున్నారు. వీటి ద్వారా నీటిని శుద్ధి చేసి చెరువులోకి పంపిస్తారు. ఇందులో నుంచి వేరు చేసిన వేస్టేజీని డంపు యార్డుకు పంపించేలా చర్యలు తీసుకుంటున్నారు.పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య నాలా నిర్మాణము ,అండర్ గ్రౌండ్ డ్రయినేజ్ ,సీవరేజ్ ట్రీట్ మెంట్ ప్లాంట్ నిర్మాణము చేపట్టడం జరిగింది.ఈ నిర్మాణము పనికి సంబంధించి ఇప్పటి వరకు 80శాతం పనులు పూర్తి చేశారు. ఈ పనిలో నాలా 1.35 కి.మీ నిర్మాణము వల్ల గతంలో వర్షాలు వచ్చినప్పుడు పట్టణంలోని శ్రీరామ్ నగర్ ,తిరుమల నగర్ ,శ్రీనగర్ ,జాకిర్ హుస్సేన్ నగర్ , భగత్ సింగ్ 60 ఫిట్ రోడ్ ,విద్యానగర్ ,శ్రీనివాస్ కాలనీ ,హ్యూబట్ నగర్ లలో వర్షం నీరు ఇళ్లలోకి ప్రవహించేది.ఈ క్రమంలో నాలా నిర్మాణంతో వర్షపు నీరు ఇళ్లలోకి రాకుండా చేశారు. అదేవిధంగా పట్టణంలో నాలకు అనుకుని వున్నా వార్డ్ లలో 45 కి.మీ మేర అండర్ గ్రౌండ్ డ్రయినేజి పైపు లైను 8500 గృహాలకు వేయడం పూర్తి చేశారు. ఎస్టీపి నిర్మాణము పూర్తి కాగానే ఇంటర్నల్ కనెక్షన్ ను కల్పనున్నారు.దీంతో ఇండ్లలోని సెప్టిక్ ట్యాన్క్ ల నుండి వచ్చే మల,విసర్జన నీరు నేరుగా ట్రీట్ మెంట్ ప్లాంట్ కు చేరుతాయి. కాగా పట్టణంలోని పుల్లారెడ్డి, నల్ల చెరువు ల వద్ద రెండు సీవరేజ్ ట్రీట్ మెంట్ ప్లాంట్స్ నిర్మాణాలు చేస్తున్నారు.

రోజుకు 2 కోట్ల లీటర్ల నీటి శుద్ధి...



ఒక్కో 10ఎంఎల్‌డీ మురుగునీటి శుద్ధి కేంద్రంతో రోజుకు కోటి లీటర్ల నీటిని శుద్ధి చేయనుండగా రెండూ పూర్తయితే రోజుకు 2 కోట్ల మురుగు నీరు శుద్ధి కానుంది. ప్రస్తుతం పట్టణానికి రోజుకు 20 ఎంఎల్‌డీ స్వచ్ఛమైన నీరు వస్తుండగా అందులో 20శాతం మంచినీరు, 80శాతం మురుగునీరు దిగువకు వెళ్తున్నది. ఈ లెక్కన పట్టణం నుంచి వెలువడే 16 ఎంఎల్‌డీ నీటిని శుద్ధి చేయాల్సి ఉంటుంది. అయితే పుల్లారెడ్డి చెరువు, నల్లచెరువు వద్ద ఒక్కో శుద్ధి కేంద్రం 10 ఎంఎల్‌డీల కెపాసిటీతో నిర్మిస్తుండగా రెండూ కలిపి 20 ఎంఎల్‌డీలు శుద్ధి చేయనున్నాయి.

నీటి శుద్ధి కేంద్రంతో తీరనున్న ఇక్కట్లు...

పట్టణంలోని అన్ని ప్రధాన కాలువలు, నాలాల గుండా వచ్చే మురికినీరు జమ్మిగడ్డ సమీపంలోని పుల్లా రెడ్డి చెరువులోకి వచ్చి చేరేది. దీంతో ఆ ప్రాంతమంతా దుర్వాసనతో భరించలేని కంపుతో పాదచారులు, వాహన దారులు, నివాస ప్రజలు తీవ్ర అవస్థలు పడేవారు. అంతే కాకుండా ఆ నీరు తాగిన మూగజీవాలు కూడా రోగాల బారిన పడడంతో పాటు చెరువు కింద ఉన్న పొలాలకు సరైన దిగుబడి వచ్చేది కాదు.

ఈ నీటి శుద్ధి కేంద్రం నిర్మాణం పూర్తి అయితే ఇందులో శుద్ధి అయిన జలాలను చెరువులోకి వదులుతారు. దీంతో దుర్వా సన పోవడంతో పాటు ఆ నీటిని రైతులు తమ పొలాలకు వాడుకొని అధిక దిగుబడి పొందవచ్చు. ఎన్నో ఏండ్లుగా ఎదు ర్కొంటున్న ఈ సమస్యను మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి పురపాలకశాఖ మంత్రి కేటీఆర్‌తో మాట్లాడి నిధులు మంజూరు చేయించి పనులు వేగవంతంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్న విషయం తెల్సిందే.

శుద్ధి కేంద్రంతో మురుగుకు శాశ్వత విముక్తి...

పట్టణంలో మురుగు రోడ్లపైకి రాకుండా చేయడమే గాక దిగువకు వెళ్లే మురుగుతో ఇబ్బందిపడే ప్రాంతాలకు విముక్తి కల్పించడంపై మంత్రి జగదీష్ రెడ్డి దృష్టి సారించారు.ఈ నేపథ్యంలో నెపుల్లారెడ్డి చెరువు వద్ద ఒక మురుగునీటి శుద్ధి కేంద్రం మంజూరై 90 శాతం పనులు పూర్తి కావస్తున్నాయి. శుద్ధి కేంద్రంలో ఇన్‌టెక్ వెల్, గ్రిడ్ ఛాంబర్, ఎస్‌బీఆర్ ట్యాంక్, క్లోరిన్ కాంటాక్ట్ ట్యాంక్ ఉండగా జుయిూగుయిూ చీన్నింట్ఖో శ్ఖుద్ధి జుూగుతూ బజీటకు జుణ్తుంది. ట్యాంక్ అడుగున చేరే బురదను కేక్‌లా మార్చి దానిని ఎరువుగా వినియోగించనున్నారు. ప్లాంట్‌లో శుద్ధి చేసిన నీటిని వ్యవసాయానికి, పరిశ్రమలకు వినియోగించవచ్చు. వేరు చేసిన గట్టి మురుగును ఎరువుగా కూడా వాడుకోవచ్చని అధికారులు చెప్తున్నారు.

మంత్రి జగదీష్‌రెడ్డికి ప్రజలంతా రుణపడి ఉంటారు

మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్



నీటి శుద్ధి కేంద్రం ఏర్పాటుకు కృషి చేసిన మంత్రి జగదీష్‌రెడ్డికి ప్రజలంతా రుణపడి ఉంటారు. ఇప్పటికే పట్టణంలో సీసీ డ్రైనేజీలు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీల నిర్మాణం పూర్తి చేయడంతో పాటు నీటి శుద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేసి మురుగు నీటిని రీసైక్లింగ్ చేసి చెరువులోకి వదలడం హర్షణీయం. ఇలా శుద్ధి అయిన నీరు రైతుల అవసరాలకు వినియోగపడడమే కాకుండా వాతావరణ కాలుష్యం లేకుండా చేస్తుంది. మంత్రి జగదీశ్‌రెడ్డి హయాంలోనే ఈ నీటి శుద్ధి కేంద్రం ఏర్పాటు కావడం ఆనందంగా ఉంది.

పనులు వేగవంతంగా జరుగుతున్నాయి-మున్సిపల్ కమిషనర్ పి.రామాంజులరెడ్డి



నాళాలు, డ్రెయినేజీల ద్వారా వచ్చే మురికి నీటిని శుద్ధి చేసేందుకు మంత్రి జగదీష్ రెడ్డి కృషి తో మంజూరైన రూ 81కోట్లతో పుల్లారెడ్డి చెరువు వద్ద ఏర్పాటు చేసిననీటి శుద్ధి కేంద్రా నిర్మాణం పూర్తి కావస్తోంది. ఇప్పటికే పట్టణంలోని అన్ని ప్రధాన రహదారుల్లో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులు పూర్తి అయింది. నీటి శుద్ధి కేంద్రం పనులు ముమ్మరంగా సాగుతున్నాయి.90 శాతం పనులు పూర్తి కాగా త్వరలోనే అందుబాటులోకి తెచ్చేందుకు తీవ్ర కృషి చేస్తున్నాం.

ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-నల్లగొండరూరల్

కనగల్ మండలం చిన్న మాదారం గ్రామ పంచాయతీ పరిధిలో గల తంగేళ్లవారిగూడెంకి చెందిన స్వప్న మాధురి (13) అనారోగ్యంతో బుధవారం మరణించారు. ఆమె మృతదేహానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పిల్లి రామరాజు పూలమాల వేసి నివాళిలర్పించి, కుటుంబ సభ్యులకు రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మెండే విజయపెద్దులు, వార్డు మెంబర్ నర్సింగ్ రామనారాయణ, చిమట వీరయ్య, తలమల్ల నాగయ్య, చెనగొని యాదయ్య, ఎల్లయ్య, సైదులు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని మంగళపల్లి గ్రామానికి చెందిన గాదరి గిరిబాబు అనారోగ్యంతో మృతి చెందారు. బుధవారం టీపీసీసీ రాష్ట్ర మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ ఆయన మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. దహన సంస్కారాల నిమిత్తం ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు సంధినేని వెంకటేశ్వరరావు, శ్రీకాంత్, పెరుమాళ్ళ నాగయ్య, శ్రీను, రాజేష్, బాలాజీ, వెంకటయ్య, నాగరాజు, నాగబాబు, కృష్ణయ్య, శంకరయ్య, లింగయ్య పాల్గొన్నారు.

బండి సంజయ్‌ను కఠినంగా శిక్షించాలి

- కేంద్ర మంత్రివర్గం నుండి కిషన్‌రెడ్డిని బర్తరఫ్ చేయాలి
- విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే రవీంద్ర కుమార్

నవతెలంగాణ-దేవరకొండ

ప్రశ్న పత్రాల లీకేజీలో అడ్డంగా దొరికిపోయిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌ను వెంటనే కఠినంగా శిక్షించాలని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర మంత్రివర్గం నుంచి కిషన్‌రెడ్డిని బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రశ్న పత్రాలు లీకేజీలో రాజకీయ పార్టీ పాత్ర ఉండడం దురదృష్టకరమన్నారు. విద్యార్థుల జీవితాలతో ఆటలాడుకుంటున్న బిజెపిని గ్రామ గ్రామాన నిలదీయాలని యువత, విద్యార్థులను సూచించారు. ఈ విలేకరుల సమావేశంలో మునిసిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, వైస్ చైర్మన్ మహమ్మద్ రహత్ అలీ, ఎంపీపీ నల్లగాసు జాన్ యాదవ్, వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, రైతుబంధు అధ్యక్షులు సిరందాసు కృష్ణయ్య రాజనేని వెంకటేశ్వరరావు, మారుపాకుల సురేష్ గౌడ్, వేముల రాజు, కౌన్సిలర్లు మహమ్మద్ రైస్, జయప్రకాష్ ,బడిత్య దేవేందర్ నాయక్, వేముల రాజు బొడ్డు ల్లి కృష్ణ ,విష్ణువర్ధన్ రెడ్డి ,ఇలియాస్, చిత్రం ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.



పార్టీకి పూర్వవైభవం తీసుకొచ్చేందుకు కృషి చేస్తా

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ మండలంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు కృషి చేస్తానని ఆ పార్టీ నూతన మండల అధ్యక్షుడు యాస కరుణాకర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య నివాసంలో టీపీసీసీ అధికార ప్రతినిధి సుంకరబోయిన నరసింహ నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. తనపై నమ్మకం ఉంచి మండల అధ్యక్ష పదవి అప్పగించినందుకు టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, మాజీ మంత్రి కే.జానారెడ్డి, ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, , టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య, డీసీసీ అధ్యక్షుడు శంకర్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. కరుణాకర్ రెడ్డి నియామకం పట్ల మాజీ మండల అధ్యక్షుడు రాచకొండ లింగయ్య, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు గుండా జలంధర్ రెడ్డితో పాటు పలువురు అభినందించారు.



నకిరేకల్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడిగా లింగాల

నకిరేకల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నకిరేకల్‌కు చెందిన లింగాల వెంకటేశ్వర్లును నియమించినట్లు ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు శంకర్‌నాయక్ ఉత్తర్వులు జారీ చేశారు. బుధవారం నియామక పత్రాలను వెంకటేశ్వర్లుకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నకిరేకల్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. ఆయన నియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

నవతెలంగాణ

బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

నవతెలంగాణ-నల్లగొండరూరల్

బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్‌రావు 116 జయంతి కార్యక్రమం బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో బుధవారం నల్లగొండ జిల్లా కేంద్రంలో ఉన్న బాబు జగ్జీవన్‌రావు విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు అయితగోని జనార్దన్‌గౌడ్ మాట్లాడారు.

మర్రిగూడ :మర్రిగూడ మండలంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామపంచాయతీలు,ఆయా పార్టీల ఆధ్వర్యంలో బుధవారం స్వతంత్ర సమరయోధుడు, సమతవాది, సంఘసంస్కర్త, భారత తొలి ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎమ్మార్వో తారక రామన్, ఆర్ ఐ బషీర్, సూపరిండెంట్ సయ్యద్ యాకూబ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దం నరసింహ గౌడ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు సిరిపంగి శ్రీనివాస్,శివన్నగూడ సర్పంచ్ సబిత యాదగిరి రెడ్డి,కార్యాలయ సిబ్బంది,గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

దామరచర్ల : దామరచర్ల మండల కేంద్రంలోని తహాశీల్దార్ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ జి.గణేష్ కార్యాలయ సిబ్బంది రెహమాన్, వీఆర్‌ఏలు పల్లా ప్రవీణ్ కుమార్, షేక్ జానీ భాష, బెజ్జం కళ్యాణ్, గండెల రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

నాంపల్లి : భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి వేడుకలు నాంపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు, నాంపల్లి వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘం డైరెక్టర్ కుంభం కృష్ణారెడ్డి పాల్గొని జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అదేవిధంగా మండల కేంద్రంలోని కోమటికుంట చౌరస్తా వద్ద జగ్జీవన్ రామ్ విగ్రహ ప్రతిష్ట కోసం భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎండి సత్తార్, తెలంగాణ అమరవీరుల ఆశయాల సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షులు కోరే సాయిరాం, వార్డు సభ్యులు లు గాదెపాక వేలాద్రి, గుండెబోయిన సత్తయ్య, నాంపల్లి హనుమంతు, పంగ కొండయ్య, సీనియర్



కేతపల్లి

పాత్రికేయులు గాలెంక గురుపాదం, గాదెపాక శ్రీరాములు, ఎదుల్ల వెంకటేశ్వర్లు,బెల్లి సత్తయ్య, ఎదుల్ల పృధ్వి రాజ్, గాదెపాక యాదయ్య (ప్రిన్సిపాల్), కోరె నగేష్, సైదులు, దేవయ్య, జలంధర్, ప్రవీణ్, వైష్ణవి తదితరులు పాల్గొన్నారు.

సుంకి శాల: మండలం లోని శుంకిశాల గ్రామంలో సర్పంచ్ బాషిపాక రామన్న బాబు జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ అట్టడుగు వర్గాల అభ్యున్నతికి, అణగారిన ప్రజల సమాన హక్కుల కోసం చేసిన పోరాటం మరువలేనిదని అలాగే స్వాతంత్ర్య సమరయోధుడిగా, రాజకీయ వేత్తగా, భారత తొలి ఉపప్రధానిగా దేశసేవకు అంకితమైన ఆయన జీవితం స్ఫూర్తిదాయకం అన్నారు. ఓటమి ఎరుగని నాయకుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఆయన ఆశయసాధనకు ప్రతి ఒక్కరు కృషి చేస్తూ వారి జీవితం భావి తరాలకు ఆదర్శం కావాలి అన్నారు. ఈ కార్యక్రమంలో మాద లచ్చయ్య, అందుగుల వెంకటయ్య, పల్లపు సోభన్ బాబు, కోత్తగోళ్ళ శ్రీరాములు, బుడిగపాక లక్ష్మయ్య, బొమ్మ వెంకటయ్య, కమలాకర్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

నాగార్జునసాగర్ :నందికొండ మున్సిపాలిటీ కార్యాలయంలో భారతదేశ మాజీ ఉప ప్రధానమంత్రి,స్వాతంత్ర సమరయోధుడు, దళిత వర్గాల అభివృద్ధి కోసం పాటుపడిన బాబు జగ్జీవన్ రామ్ 116 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో కమల నెహ్రూ దవఖాన డాక్టర్ల చే (సిపిఆర్) కార్డియో పల్మనరీ రెస్యూసిటేషన్ హఠాత్తుగా గుండె నొప్పి వచ్చిన వాళ్లకు ప్రథమ చికిత్స ఎలా చేయాలో అవగాహన సదస్సులో వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బిన్ని,కౌన్సిలర్లు ఈర్ల రామకృష్ణ , రమేష్ జీ, నాయకులు నాగ శిరీష మోహన్ నాయక్ ,ఆదాసు విక్రమ్ ,డాక్టర్ చక్రవర్తి , లక్పతి నాయక్ , బాలు నాయక్ నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

మాడుగులపల్లి : భారతదేశ మాజీ ఉప ప్రధానమంత్రి,స్వాతంత్ర సమరయోధుడు,దళిత వర్గాల అభివృద్ధి కోసం పాటుపడిన బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎంపీపీ పోకల శ్రీవిద్యా రాజు పిలుపునిచ్చారు. జగ్జీవన్ రామ్ 116 జయంతిని పురస్కరించుకుని బుధవారం మండలంలోని ఎంపీడీవో



పెద్దఅడిశర్లపల్లి

కార్యాలయంలో నిర్వహించిన జయంతి ఉత్సవాల్లో వారు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జితేందర్‌రెడ్డి, ఎంపీ ఓ రవికుమార్, ఏపీవో శ్రీనివాసరెడ్డి, జెడ్పీటిసి పుల్లెంల సైదులు, ఎంపీపీ ముఖ్య సలహాదారుడు పోకల రాజు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చేపూరి సత్యం మరియు సిబ్బందితోపాటు తదితరులు పాల్గొన్నారు.

చండూర్ : భారత దేశ మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ 116 వ జయంతి సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి పల్లె కళ్యాణి రవి కుమార్ ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి స్వరూప రాణి, మండల వ్యవసాయ అధికారి పరసగోని మల్లేష్ , ఏ పీ ఓ శ్రీనివాస్ , కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కేతపల్లి : భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ జయంతి ఉత్సవాన్ని బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సమతావాది సంస్కరణవాది అంటరానితనం నిషేధం జమీందారీ వ్యవస్థ రద్దు వంటి మౌలిక విషయాలను స్వతంత్రానికంటే ముందే ప్రజలకు పరిచయం చేసిన దేశ మొట్టమొదటి దళిత ఉప ప్రధానమంత్రి డాక్టర్ భారతరత్న బాబు జగ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమం అధికారులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పెరుమళ్ళ శేఖర్ మాట్లాడుతూ ప్రజలందరూ సమానులే అని కొనియాడారు. ఈ ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ బోళ్ల వెంకటరెడ్డి ఎంపీడీవో కే.రమేష్, దీన్ దయాల్ సూపర్డెంట్ భవాని, సులోచన సీనియర్ అసిస్టెంట్, సురేందర్ అసిస్టెంట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో..

దళిత బహుజనుల సంక్షేమం కోసం అవిశ్రాంతంగా కృషిచేసి భారత దేశ ఉప ప్రధానిగా విశేష సేవలు అందించిన స్వాతంత్ర సమరయోధుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి మైనార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ యూసుఫ్ జానీ, రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ స్టేట్ కోఆర్డినేటర్ అలుగుబెల్లి మహేందర్ రెడ్డి, డిసిసి సెక్రటరీ కోట పుల్లయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు భయ్యా ముత్తయ్య, ఎస్సీ సెల్ టౌన్ ప్రెసిడెంట్ మట్టి ఆంథోనీ, దోమల పెళ్లి రాములు పాల్గొన్నారు.

పెద్దఅడిశర్లపల్లి : దేశంలో కుల రహిత సమాజం, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేసిన మహా నేత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవ్ రాం ఆశయాల సాధన కోసం యువత కృషి చేయాలని గుడిపల్లి సర్పంచ్ శీలం శేఖర్‌రెడ్డి అన్నారు. బుదవారం మండలంలోని గుడిపల్లి గ్రామంలో బాబూ జగ్జీవన్ రాం 116 జయంతిని పురస్కరించుకొని అయన చిత్ర పటానికి పలువురు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య, సామాజిక సమానత్వం కోసం పోరాడిన ఆదర్శ ప్రాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బి. లక్ష్మమ్మ, పంచాయతీ కార్యదర్శి నవీన్,బీఆర్‌ఎస్ నాయకులు ఎ.నర్సింహ, సుధాకర్ రెడ్డి, యర్ర యాదగిరి, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

చిట్యాలటౌన్ : బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఎంపిటిసి ఎద్దులపూరి కృష్ణ చిట్యాల పట్టణంలోని జగ్జీవన్ రామ్ విగ్రహంకు పూలమాల వేసి ఘన నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమం లో బట్టు ఐలేష్, ఏర్పుల పరమేష్ ,కుక్కల మోహన్, తాండూరు చంద్రం ,కొసనం అశోక్ , అమరోజు మదన్,ఉయ్యాల రమేష్ ,రాజు, బాకీ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మొక్కుబడిగా సాగిన జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

- ప్రభుత్వ ప్రకటనకు పట్టింపు కరువు...
- అధికారులకు సెలవుపై ఉన్న శ్రద్ధ ప్రభుత్వ ప్రకటనపై పట్టింపు ఉండదా...?
- అధికారుల తీరుపై అగ్ర వ్యక్తం చేసిన జెడ్పీటీసీ

నవతెలంగాణ-మునుగోడు



భారత మాజీ ఉప ప్రధాని దళిత నేత డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వం ప్రకటన చేసినప్పటికీ ప్రకటనకే పరిమితమయ్యాది తప్ప ఆచరణలో అమలు కాకపోవడంతో ప్రజాసంఘాల నాయకులు, దళిత సంఘాలు, ప్రజా ప్రతినిధులు ఆగ్రహా వ్యక్తం చేస్తున్నారు. బుధవారం జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు నిర్వహించాల్సిన అధికారులు విధులకు హాజరు కాకుండా కార్యాలయాలకు తాళాలు వేశారు. కొన్ని శాఖల అధికారులు అధికారులు మొక్కుబడిగా చేసినప్పటికీ పలు శాఖల అధికారులు జయంతి వేడుకలు నిర్వహించకుండా కార్యాలయాలకు తాళం వేయడంతో దళిత సంఘాలు, ప్రజాసంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు అధికారుల తీరుపై మండిపడ్డారు. మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించే జయంతి వేడుకలో పాల్గొనేందుకు ప్రజా ప్రతినిధులు కార్యాలయం వద్దకు వచ్చినప్పటికీ సంబంధిత అధికారులు రాకపోవడంతో వచ్చిన కొంతమంది ప్రజాప్రతినిధులు జయంతి వేడుకలలో పాల్గొనకుండానే వెళ్లారు. మధ్యాహ్నం 12 గంటల సమయంలో వేడుకలు నిర్వహించేందుకు హాజరైన ఎంపీడీవో జానయ్యను కార్యక్రమం నిర్వహించే సమయం ఇదేనా అని మునుగోడు జెడ్పీటీసీ నార బోయిన స్వరూప రాణి రవి ముదిరాజ్ ప్రశ్నించడంతో జయంతి వేడుకలను నిర్వహించేందుకు సమయం అనేది ఉండదు ఏ టైంలో నైనా జరుపుకోవాలని నిర్లక్ష్యంగా సమాధానం చెపుతూనే... ప్రభుత్వం సెలవు ప్రకటించినప్పటికీ వేడుకను నిర్వహించాలనే ఆలస్యమైన వచ్చానని చెప్పడంతో జడ్పీటిసి ఆగ్రహానికి గురై అధికారులకు ప్రభుత్వం ప్రకటించిన సెలవుపై ఉన్న శ్రద్ధ మహనీయుని జయంతి వేడుకను నిర్వహించాలనే బాధ్యత పై శ్రద్ధ లేకపోవడంతో మహనీయులను అవమానపరిచినట్లేనని విమర్శించారు. సమయపాలన లేకుండా మొక్కుబడిగా మహనీయుల జయంతులను నిర్వహించడం దారుణమని మండిపడ్డారు. ఇలాంటి సంఘటన పునరావృతం అయినట్లయితే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జానయ్య, మునుగోడు సర్పంచ్ మిర్యాల వెంకన్న, ఉజ్వల రూలర్ డెవలప్మెంట్ వ్యవస్థాపకులు బొడ్డు నాగరాజుగౌడ్, ఏపీవో సీనయ్య, బీఆర్‌ఎస్ నాయకులు జంగిలి నాగరాజ్ తదితరులు ఉన్నారు.



కార్యకర్తకు అండగా దేవేందర్ యువసేన

నవతెలంగాణ-చింతపల్లి

చింతపల్లి మండలం తీదేడు గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ పార్టీ కార్యకర్త బొడ్డు వెంకటయ్య ఇటీవల ఇంటి వద్ద జారీ పడడంతో కాలుకు ప్యాక్చర్ అయ్యింది. విషయం తెలుసుకున్న దేవేందర్ యువసేన నాయకులు బుధవారం వెంకటయ్యను పరామర్శించి అండగా నిలబడ్డారు. ఆర్థిక పరిస్థితి లేక పసరు కట్టు కట్టుకోవడానికి కూడా ఇబ్బందిగా ఉండడంతో దేవేందరన్న యువసేన నాయకులు, బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు చింతకుంట్ల రాకేష్ పసరు కట్టు కొరకు వెంకటయ్యకు 20,000 రూపాయలను అందజేశారు. ఈ సందర్భంగా రాకేష్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ తీదేడు గ్రామ పెద్దలు మర్రు రామారావు, దేవేందరన్న యువసేన నాయకులు చింతకుంట్ల రాకేష్, మాదగోని కృష్ణ గౌడ్, కోన్ రెడ్డి సోమలింగం, రెడ్డి సైదులు ముదిరాజ్, వలమోని వెంకటయ్య, మోర అశోక్ చారి, రాసిక శిరీష్, కలగోని కిరణ్ గౌడ్, రెడ్డి గణేష్, రాశిక సాయి, బొడ్డు వెంకటయ్య కుమారడు బొడ్డు శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

దాడిని ఖండిస్తూ నిరసన

నవతెలంగాణ-చిట్యాల

ఆరెకుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చెట్టిపల్లి శివాజీపై జరిగిన దాడిని ఖండిస్తూ చిట్యాల మండలం ఆరేగూడెం గ్రామంలో ఆరెకుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బుధవారం నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాగంపల్లి, శ్యామ్ సుందర్, జిల్లా గౌరవఅధ్యక్షుడు సిందె అంజనేయులు, గ్రామ అధ్యక్షుడు మురాల రామలింగస్వామి, కార్యదర్శి నాగంపల్లి కిషోర్, ప్రచార కార్యదర్శులు లడే శ్రీనివాస్, మురాల తిరుమలయ్య, మురాల శ్రీనివాస్, మోకిడి వీరాస్వామి, మురాల గొపయ్య, మురాల శివ, మోకిడి వినయ్, మురాల శేఖర్, సాపిడి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

తల్లిదండ్రులకు పాదపూజ

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



తల్లిదండ్రులకు పాదపూజ మహత్తర కార్యక్రమాన్ని మండల పరిధిలోని ఎల్లారెడ్డిగూడెం గ్రామంలో గల శ్రీ కృష్ణవేణి హై స్కూల్‌లో మంగళవారం రాత్రి విద్యార్థులు వారి తల్లిదండ్రులకు పాదపూజ చేసి ఘనంగా వారిని పూజించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మట్ట చెన్నయ్యగౌడ్ మాట్లాడుతూ పాఠశాల దశ నుండే విద్యార్థులలో నైతిక విలువలు పెంపొందించడంలో భాగంగా సంస్కార వికాస సాధన యోగ శిబిరాన్ని ఆచార్య రమేష్ గురూజీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలోపాఠశాల చైర్మన్ మట్ట సబిత, డాక్టర్ యానాల ప్రభాకర్‌రెడ్డి, ట్రస్మా రాష్ట్ర నాయకులు డాక్టర్ కోడి శ్రీనివాసులు, నల్లగొండ జిల్లా ట్రస్మా అధ్యక్షులు జీవీ. రావు, జనరల్ సెక్రెటరీ ట్రస్మా నలగొండ డాక్టర్ సూర్యగౌడ్, మోటివేషనల్ స్పీకర్, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళన సమావేశం విజయవంతం చేయాలి

కోదాడరూరల్ :ఈ నెల 16న జరిగే ఆత్మీయ సమ్మేళన సమావేశం విజయవంతం చేయాలని వార్డు కౌన్సిలర్ కల్లూరి పద్మజ అన్నారు. బుధవారం పట్టణంలోని 16 వార్డులో ఏర్పాటుచేసిన ఆత్మీయ సమ్మేళన సన్నహాక సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ నెల 16న జరిగే ఆత్మీయ సమ్మేళనా సమావేశ కార్యక్రమానికి ప్రతి ఇంటి కుటుంబ సభ్యులందరూ పాల్గొని ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు పరిశీలకులుగా ఈదుల కృష్ణయ్య, బీఆర్‌ఎస్ పట్టణ ఉపాధ్యక్షులు సూర్యరెడ్డి, బుడిగం నరేష్, కోటేశ్వరరావు, కాజా మొయినుద్దీన్, పుల్లారావు, విజయ్, ఎస్కే పాషా, నాగమణి, ధనలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

బైక్ అదుపు తప్పి వ్యక్తి మృతి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

బైక్ అదుపు తప్పి వ్యక్తి మరణించిన సంఘటన బుధవారం నల్లగొండ పట్టణం దీప కుంట గ్రామ సమీపంలో జరిగింది. నల్లగొండ రూరల్ ఎస్సై కంచర్ల భాస్కర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం నల్లగొండ పట్టణం లైన్ వాడకు చెందిన మద్దిరాల సాయి (24) మునుగోడు లోని బంధువుల ఇంటికి వెళ్లి వస్తుండగా దీపకుంట సమీపంలోకి రాగానే బైక్ అదుపు తప్పి లోయలో పడింది. తలకు బలమైన గాయం తగలడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు.

విద్యుత్ తీగలు తగిలి గడ్డి ట్రాక్టర్ దగ్ధం

డ్రైవర్‌కు పోలీసులు జరిమానా

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ పట్టణంలోని ప్రకాష్ నగర్‌లో పరిమితికి మించి గడ్డిని ట్రాక్టర్‌పై తరలిస్తుండగా... విద్యుత్ తీగల తగిలి మంటలు వ్యాపించడంతో బుధవారం గడ్డి ట్రాక్టర్ దగ్ధమైంది. డ్రైవర్ వినోద్ ట్రాక్టర్ ఇంజన్ వేరు చేయడంతో ప్రమాదం తప్పింది. పరిమితికి మించి లోడ్ వేసినందుకు గాను డ్రైవర్ వినోద్ కుమార్‌పై రవాణా చట్టం ప్రకారం జరిమానా విధించినట్లు ఒకటో పట్టణ సీఐ రాఘవేందర్ తెలిపారు. ట్రాక్టర్లు, లారీలు పరిమితికి మించి లోడ్లు వేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పాదయాత్రను జయప్రదం చేయండి

- సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం

నవతెలంగాణ-మర్రిగూడ

బీజేపీ ప్రభుత్వం చేపడుతున్న మతోన్మాద, రాజ్యాంగ, లౌకిక ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 18 నుండి మే 5 వరకు మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామ గ్రామాన చేపడుతున్న పాదయాత్రను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం పిలుపునిచ్చారు. బుధవారం మర్రిగూడ మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో ఎరుకల నిరంజన్ గౌడ్ అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరై మాట్లాడారు.బిజెపి ప్రభుత్వం ఆర్‌ఎస్ఎస్ సంఘ విధానాల కనుసైగలో నడుస్తున్నదని అన్నారు. భిన్న మతాలు, భిన్న జాతులు, భిన్న సంస్కృతిలో ఉన్న భారతదేశాన్ని మతోన్మాదంగా మార్చేందుకు మోడీ ప్రభుత్వం కుట్ర పన్నుతుందని అన్నారు.మే 5వ తేదీన పాదయాత్ర ముగింపు భారీ బహిరంగ సభ చండూరు మండలంలో ఉంటుందని దీనికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనమనేని సాంబశివరావు హాజరవుతారని పేర్కొన్నారు.ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి ఈదుల బిక్షం రెడ్డి, సహాయ కార్యదర్శి బూడిద సురేష్,కార్యవర్గ సభ్యులు చెల్లం పాండురంగారావు, బుర్ర శేఖర్, ఆకుల రఘుమయ్య, ఏఐ ఎస్ ఎఫ్ మండల కార్యదర్శి ఇస్కిల్లా మహేందర్, ఎరుకల యాదయ్య, కళ్లెం యాదిరెడ్డి, అయితగోని వెంకటయ్య, కొండ్రెడ్డి గిరి, తదితరులు పాల్గొన్నారు.

నాంపల్లి : నల్లగొండ జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం, పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయాలని ఏప్రిల్ 14 నుండి మే 14వ తేదీ వరకు జరిపే ఇంటికి సీపీఐ పాదయాత్ర కార్య క్రమాన్ని విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం పిలుపునిచ్చారు. బుధవారం నాంపల్లి మండల కేంద్రంలోని సీపీఐ పార్టీ కార్యాలయంలో బుడిగపాక జగన్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన మండల కౌన్సిల్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణపై వివక్షత చూపెడుతుందని కృష్ణ జలాల పంపిణిలో తీవ్రమైన అన్యాయం, జాప్యం జరుగుతుందని, కృష్ణ జలాలు రెండు రాష్ట్రాల మధ్య పంపిణి చేయలేదని విమర్శించారు. తక్షణమే తెలంగాణ వాట నిర్ణయించి, ప్రాజెక్టులకు అనుమతులు ఇచ్చి పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇంటి స్థలాలు ఉన్న పేదలందరికీ ఇల్లు నిర్మాణం కోసం 5 లక్షల రూపాయలు ఇవ్వాలని, రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ చేయాలని, అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డు,పింఛన్లు ఇవ్వాలని, దళితులకు దళిత బంధు ఇవ్వాలని, ప్రతి మండల కేంద్రంలో 30 పడకల ఆసుపత్రిని నిర్మాణం చేయాలని, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మే ఐదవ తేదీన చండూర్‌లో జరిగే ముగింపు బహిరంగ సభను విజయవంతం చేయాలని చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు అంజాచారి, మండల కార్యదర్శి సూధనబోయిన రమేష్, మురళి కృష్ణ, వెంకటయ్య, రాజు, జగన్, స్వామి, సత్తిరెడ్డి, సత్తయ్య చంద్రారెడ్డి, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



బీజేపీ నుండి బండి సంజయ్‌ని సస్పెండ్ చేయాలి

- ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

నవతెలంగాణ-చండూరు

పదవ తరగతి పేపర్ లీకేజి విషయంలో, లక్షలాది మంది నిరుద్యోగ ఉద్యోగాలతో చలగాటమడుతున్న, బీఆర్‌ఎస్‌ను బదునం చేస్తున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌ను బీజేపీ పార్టీ నుండి సస్పెండ్ చేయాలని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఒక ప్రజాప్రతినిధికి పేపర్ లీకేజి గురించి తెలిస్తే బాధ్యతవహించి పోలీసులకు తెలపాలి కానీ సోషల్ మీడియాలో పేపర్ లీకేజి అని ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. లీకేజిలు చేస్తున్న వారు అంత బిజెపి నాయకుల సన్నిహితులే అని మండిపడ్డారు. ప్రజలంతా బిఆర్ఎస్ పార్టీ వైపు ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పల్లె కళ్యాణి రవికుమార్, కౌన్సిలర్లు కోడి వెంకన్న, అనపర్తి శేఖర్, కోన్ రెడ్డి యాదయ్య, పట్టణ అధ్యక్షులు భూతరాజు దశరథ, సర్పంచులు, పార్టీ నేతలు పాల్గొన్నారు.

పది పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

- అవకతవకలు జరిగితే సంబంధిత అధికారులే బాధ్యత వహించాలి
- జిల్లా కలెక్టర్ టీ. వినయ్‌కృష్ణారెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

పదో తరగతి పరీక్షలను పగడ్బందీగా, పటిష్టమైన భద్రతతో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ టీ. వినయ్ కృష్ణారెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్‌లోని ఉదయదిత్య భవన్‌లో చీఫ్ సూపరింటెండెంట్‌లు, డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు, ఎంఈఓలతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి పరీక్షల నిర్వహణపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షా కేంద్రాలలో ఏవైనా అక్రమాలు, అవకతవకలు జరిగినట్లయితే చీఫ్ సూపరింటెండెంట్‌లు, డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు, సెంటర్ కస్టోడియన్లు బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. పరీక్షా విధులలో పాల్గొనే సిబ్బంది తమ సెల్ ఫోను ను ఇంటి వద్ద వదిలేసి రావాలని, పరీక్షా కేంద్రాలకు వచ్చే ఏఎన్ఎం, సిబ్బంది, విద్యార్థులను చాలా జాగ్రత్తగా పరిశీలించి మాత్రమే పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించాలని సూచించారు. ఒకసారి పరీక్ష కేంద్రంలోకి వచ్చిన సిబ్బంది పరీక్ష ముగిసే వరకు బయటికి వెళ్ళకూడదని ఆదేశించారు. పరీక్ష కేంద్రం చుట్టూ 100 మీటర్ల దూరంలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని సూచించిన పరిధిలోకి ఎవరు కూడా రాకుండా చూడాలని ఆదేశించారు.



పరీక్ష ప్రశ్న పత్రాలను, జవాబు పత్రాలను పోలీసు సిబ్బంది సహాయం లేకుండా పోలీస్ స్టేషన్ నుండి పరీక్షా కేంద్రం వరకు పరీక్ష కేంద్రం నుండి పోస్ట్ ఆఫీస్ కి తీసుకు వెళ్లకూడదని సూచించారు. పరీక్ష ప్రశ్నా పత్రాలు వాటిపై వదంతులను వాట్సాప్ గ్రూపులలో గాని, సామాజిక మాధ్యాల్లో గాని ప్రచారం చేయకూడదని ఎవరైనా పొరపాటున చేసిన కూడా వారిని విధుల నుండి శాశ్వతంగా తొలగించనున్నట్లు హెచ్చరించారు. నిబంధనలను అతిక్రమించిన వారిపై పరీక్షల చట్టం 25/97 ప్రకారం ఏడు సంవత్సరాల జైలు శిక్ష, లక్ష రూపాయల జరిమానాకు శిక్షార్హులు అవుతారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు భాస్కరరావు, కుషఘ్బ గుప్తా, విద్యాశాఖ అధికారి బిక్షపతి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

టెన్త్ హిందీ ప్రశ్న పత్రం కేసులో నిందితుడు బండి సంజయ్ అరెస్టు

- అరెస్టుతో ఉద్రిక్తత
- కరీంనగర్ నుండి బొమ్మలరామారం పోలీస్ స్టేషన్
- 151,154,157, సెక్షన్ కింద కేసులు నమోదు

నవతెలంగాణ -బొమ్మలరామారం

బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌ను కరీంనగర్‌లో మంగళవారం అర్ధరాత్రి అరెస్టు చేశారు. అరెస్టు చేసిన అనంతరం యాదాద్రిభువనగిరి జిల్లా బొమ్మలరామారం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. విషయం తెలుసుకున్న పలువురు నాయకులు కార్యకర్తలు బుధవారం పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు. స్టేషన్‌లోకి వెళ్లడానికి ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో అక్కడ ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. హిందీ పేపర్ లీక్ కేసులో నిందితుడిగా భావిస్తున్న ప్రశాంత్ హిందీ పేపర్‌ను బండి సంజయ్‌కు పంపించారని వరంగల్ సీపీ రంగనాథ్ మీడియాకు తెలిపిన విషయం విధితమే. బండి సంజయ్‌పై సెక్షన్ 151, 154, 157 కేసులు నమోదు చేసినట్టు సమాచారం. బండిసంజయ్ అరెస్టును తెలుసుకొని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు బొమ్మలరామారం పోలీస్‌స్టేషన్‌కు వచ్చారు. పరామర్శించేందుకు ప్రయత్నించగా పోలీసులు ఆయన్ను అడ్డుకున్నారు. కనీసం పరామర్శించేందుకు కూడా అవకాశం లేదా అని రఘునందన్ రావు ఆవేదన



వ్యక్తం చేశారు. అక్కడికి వచ్చిన బీజేపీ జిల్లా అధ్యక్షులు శ్యామ్ సుందర్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు గీతా మూర్తి, ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్, బూర నర్సయ్య గౌడ్, కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, మాజీ కాసం వెంకటేశ్వర్లు, మహిళా నాయకురాలు బొమ్మ జయ శ్రీ, రాష్ట్ర నాయకులు వట్టిపల్లీ శ్రీనివాస్ గౌడ్, సూధగాని హరి శంకర్ గౌడ్,దాసరి మల్లేశం,నార్ల నర్సింగ్ రావు,ఎంపిటిసి పక్కీరు రాజేందర్ రెడ్డి, తిరుమల కష్ణ గౌడ్, మాదిరెడ్డి సుభాష్ రెడ్డి, బీజేవైఎం మండల అధ్యక్షుడు తూముకుంట గణేష్ లతో, పాటు పలువురు నాయకులను,కార్యకర్తలను అరెస్ట్ చేసి పలు పోలీస్ స్టేషన్లకు తరలించారు.

ఎస్పీని కలిసిన మాజీ మావోయిస్టు సత్యంరెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



మాజీ మావోయిస్టు గజ్జల సత్యంరెడ్డి బుధవారం జిల్లా ఎస్పీ అపూర్వరావును కలిసి జీవనోపాధా కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ1980లో పీపుల్స్ వార్ పార్టీలో చేరి దండకారణ్యంలో మావోయిస్టు పార్టీ విస్తరణకు కీలకంగా పనిచేసినట్లు పేర్కొన్నారు. పార్టీ కేంద్ర కమిటీ సభ్యులుగా 26 సంవత్సరాలు అడవిలో ఉన్నానని, 17 సంవత్సరాలు జైలు జీవితం గడిపినట్లు వివరించారు. ఈ మధ్యనే రాయపూర్ జైలు నుండి విడుదలై జన జీవన స్రవంతిలో కలిసిపోయానని, ఇంత కాలం కుటుంబ సభ్యులకు,బంధు మిత్రులకు దూరంగా ఉన్నానని, చివరకు తల్లి తండ్రులను కూడా కోల్పోయినట్లు పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ క్షమాభిక్ష పెట్టి ప్రభుత్వ పరంగా నివాస యోగ్యం అయిన ఇల్లు,జీవనోపాధి కి 5 ఎకరాల భూమి,బ్యాంక్ లోను సౌకర్యం కలిపించాలని కోరినట్లు తెలిపారు. జిల్లా ఎస్పీ ఈ విషయమై కలెక్టర్ తో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారని పేర్కొన్నారు.

ఎంపీపీ, జెడ్పీటీసీ పరామర్శ

నవతెలంగాణ -సూర్యాపేట రూరల్

సూర్యాపేట మండల పరిధిలోని బాలెంల గ్రామ సర్పంచ్ రామసాని రమేష్ నాయుడు తండ్రి రామసాని వెంకట్రామయ్య (75) కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం రాత్రి మృతిచెందాడు. బుధవారం ఆయన మృతదేహాన్ని ఎంపీపీబీరవోలు రవీందర్‌రెడ్డి, జెడ్పీటీసీ సందర్శించి పూలమాల లేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రామసాని శ్రీనివాస నాయుడు, గ్రామ ఉప సర్పంచ్ చౌగోని సంతోష్ గౌడ్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మామిడి తిరుమలేష్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు ధారావత్ శంకర్ నాయక్, మండల ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి వాంకుడోత్ నాగరాజు నాయక్, గ్రామ శాఖ అధ్యక్షులు రామసాని శ్రీనివాస నాయుడు, తదితరులు పాల్గొన్నారు.



కుల రహిత సమాజం కోసం కృషి చేసిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్

- ఎంపీపీ సూది రెడ్డి రెడ్డి నరేందర్ రెడ్డి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

కుల రహిత సమాజం ఏర్పాటు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప నాయకుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని ఎంపీపీ సూదిరెడ్డి రెడ్డి నరేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం నార్కట్‌పల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళు లర్పించారు దేశ స్వాతంత్రం సామాజిక సమానత్వం కోసం పోరాడిన ఆదర్శ నేత అని కొనియాడారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి వెంకన్న ఎంపిటిసి చిరుమర్తి యాదయ్య కో ఆప్షన్ నెంబర్ వాజిద్ గుండె రవి ఏఈ మోహన్ మండల పంచాయతీ అధికారి సత్యనారాయణ మండల పర్యవేక్షకులు ప్రదీప్ కుమార్ తిరుగుడు నగేష్ బురి ఎల్లేష్ తదితరులు పాల్గొన్నారు.